1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
RNI : APTEL / 2023 / 89152
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 3 సంచిక : 27 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ బుధవారం 28 జనవరి 2026 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 03 ISSUE : 27 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Wednesday 28 January 2026 PAGES : 8 PRICE : 3/-

## భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్: మోదీ ప్రకటన



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 27)

భారత్-ఐరోపా సమాఖ్య మధ్య స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం కుదిరినట్లు ప్రధాని నరేంద్రమోదీ వెల్లడించారు. "నిన్న భారత్?-ఈయూ మధ్య ఎఫ్‌టీఏ కుదిరింది. ప్రపంచవ్యాప్తంగా ప్రజలు దీనిని మదర్ ఆఫ్ ఆల్ డీల్స్‌గా చర్చించుకుంటున్నారు" అని పేర్కొన్నారు. మంగళవారం గోవాలో ఇండియా ఎనర్జీ వీక్- 2026ను వర్చువల్‌గా ప్రారంభించిన సందర్భంగా ట్రేడ్ డీల్‌గురించి మాట్లాడారు.

"ఈ ఒప్పందంతో భారత్, ఐరోపా ప్రజలకు అద్భుతమైన అవకాశాలను అందిస్తుంది. ప్రపంచంలోనే పెద్ద ఆర్థికవ్యవస్థల మధ్య -మిగతా 2లో

## ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు పాక్ పన్నాగం: భారత్ మండిపాటు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 27)

ఐరాసలో పాకిస్థాన్‌వైఖరిని భారత్ మరోసారి ఎండగట్టింది . ఆపరేషన్ సిందూర్‌పై ఆ దేశ రాయబారి చేసిన తప్పుడు ప్రచారాన్ని గట్టిగా తిప్పికొట్టింది. ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు ఆ దేశం ప్రయత్నిస్తోందని మండిపడింది. ఐరాస భద్రతా మండలి సమావేశంలో పాక్ రాయబారి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. ఆపరేషన్ సిందూర్ , జమ్మూకశ్మీర్, సింధూ జలాల ఒప్పందం గురించి ప్రస్తావించారు. ఉగ్రవాదాన్ని శిక్షిస్తూ సరికొత్త సాధారణ స్థితి నెలకొల్పినట్లు భారత్ చెబుతున్న పరిస్థితి ఏమీ కనిపించడం లేదని పేర్కొన్నారు. ఈ విషయం ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో తమ ప్రతిస్పందనతోనే తేలిపోయిందని వ్యాఖ్యానించారు. దీనిపై ఐరాసలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ ఘాటుగా స్పందించారు. అంతర్జాతీయ వేదికల్లో -మిగతా 2లో

# మారుతున్న కాలానికి అనుగుణంగా
# పార్టీలో మార్పులు రావాలి



టీడీపీ బలం, బలగం కార్యకర్తలేనన్న నారా లోకేశ్
గ్రామ స్థాయి కార్యకర్త పొలిట్ బ్యూరో వరకు ఎదగాలని ఆకాంక్ష
పార్టీ పదవులకు టర్మ్ లిమిట్ ఉండాలని ప్రతిపాదన
పెన్షన్లకే ఏటా రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామన్న మంత్రి

మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలోనూ మార్పులు రావాలని, గ్రామ స్థాయి పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో స్థాయి వరకు ఎదిగేలా సంస్కరణలు చేపట్టాలని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి నారా లోకేశ్ అన్నారు. పార్టీకి కార్యకర్తలే బలం, బలగం అని, వారి త్యాగాల పునాదులపైనే తెలుగుదేశం పార్టీ నిలబడి ఉందని స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం నూతనంగా నియమితులైన 25 పార్లమెంట్ నియోజకవర్గాల కమిటీల కోసం ఏర్పాటు చేసిన వర్క్‌షాప్‌ను ఆయన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా లోకేశ్ పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

### తెలుగుదేశం పార్టీ బలం, బలగం కార్యకర్తలు

దేశంలో ఏ ప్రాంతీయ పార్టీకి లేని బలమైన కార్యకర్తల వ్యవస్థ ఒక్క తెలుగుదేశానికే సొంతమని లోకేశ్ అన్నారు. "స్వర్గీయ ఎన్టీఆర్ ఏ ముహూర్తంలో పార్టీ స్థాపించారో కానీ, మన బలం, బలగం మన కార్యకర్తలే. పుంగనూరులో నామినేషన్ పత్రాలు లాక్కున్నప్పుడు మీసాలు మెలేసిన అంజిరెడ్డి తాత, మాచర్లలో రక్తమోడుతున్నా పోలింగ్ బూత్‌లో నిలబడిన మంజుల, విజయవాడలో కంటిచూపు కోల్పోయినా జై టీడీపీ అన్న చెన్నుపాటి గాంధీ, మెడపై కత్తిపెట్టినా జై చంద్రబాబు అని ప్రాణాలు విడిచిన తోట చంద్రయ్య వంటి కార్యకర్తలే నాకు స్ఫూర్తి" అని ఆయన ఉద్వేగంగా ప్రసంగించారు. -మిగతా 2లో

## త్వరలో విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 27)

త్వరలోనే విద్యుత్ శాఖలో ఖాళీలను భర్తీ చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గంలో ఏపీ విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పంచేడులో 33/11కేవీ సబ్?స్టేషన్?ను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడారు. రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడమే లక్ష్యంగా సబ్ స్టేషన్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. గ్రామాల్లో ఆర్డీఎస్ఎస్ ద్వారా త్రీఫేస్ కరెంట్‌ను -మిగతా 2లో

## దేశ రాజకీయాల్లో 'యువగళం' పాదయాత్ర పెను సంచలనం: ఎంపీ వేమిరెడ్డి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 27)

తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ గతంలో చేపట్టిన 'యువగళం' పాదయాత్ర దేశ రాజకీయాల్లో పెను సంచలనమని ఆ పార్టీ ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. లోకేశ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా నెల్లూరులో 'యువగళం- ప్రజాగళం' పేరిట భారీ ర్యాలీ నిర్వహించారు. దీంతో నగరంలోని ప్రధాన మార్గాలు కిక్కిరిసిపోయాయి. ఈ సందర్భంగా వేమిరెడ్డి మాట్లాడుతూ.. -మిగతా 2లో

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

పెండింగ్ సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష
రాయలసీమ, ప్రకాశం జిల్లాల సమగ్రాభివృద్ధిపై ప్రధానంగా దృష్టి
500 లక్షల మెట్రిక్ టన్నుల ఉద్యాన ఉత్పత్తులే లక్ష్యంగా కార్యాచరణ
ప్రాధాన్యత క్రమంలో 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయాలని ఆదేశం
గత ప్రభుత్వంలో నిర్లక్ష్యానికి గురైన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు ప్రణాళికలు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 27)

రాష్ట్రంలో పెండింగులో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి, గత ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన నిర్మాణాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం ప్రాంతాలను ప్రపంచంలోనే అతిపెద్ద ఉద్యాన క్లస్టర్?గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కార్యాచరణ సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. మంగళవారం క్యాంపు -మిగతా 2లో

## క్యాన్సర్‌పై పోరాటానికి 'పద్మభూషణ్' స్ఫూర్తినిచ్చింది

డా.నోరి దత్తాత్రేయుడిని గజమాలతో సత్కరిస్తున్న నందమూరి బాలకృష్ణ. చిత్రంలో డా.కె.కృష్ణయ్య, జేఎస్ఆర్ ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 27)

భారత ప్రభుత్వం తనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడం సంతోషంగా ఉందని ప్రఖ్యాత క్యాన్సర్ పరిశోధకులు డా.నోరి దత్తాత్రేయుడు అన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్? ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో ప్రత్యేకంగా మాట్లాడారు. "అమెరికాలో, ప్రపంచవ్యాప్తంగా నాకు ఎన్నో అవార్డులు వచ్చాయి.. నేను చేసిన సేవలు, ఆవిష్కరణలు, పరిశోధనలకు గుర్తుగా నా దేశం పద్మభూషణ్? ప్రకటించడం ఎంతో సంతృప్తి కలిగించింది. రాబోయే రోజుల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లో, దేశంలో క్యాన్సర్ మహమ్మారిపై పోరాటాన్ని ముందుకు తీసుకెళ్లాలన్న నా దృఢ సంకల్పానికి ఈ అవార్డు ఛాలెంజ్ వంటిది. ఈ స్ఫూర్తిని కొనసాగిస్తా. నేను ఇచ్చిన రోడ్‌మ్యాప్‌ను తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు అంగీకరించారు.

దానిని సమర్థంగా అమలు చేసే బాధ్యత నాపై ఉంది. కొన్ని క్యాన్సర్లు రాకుండా నివారించే అవకాశం ఉంటుంది. వాటిని రాబోయే ఆరేడేళ్లలో పూర్తిగా తుడిచివేయాలనే లక్ష్యాన్ని కొనసాగిస్తా. మరికొన్ని క్యాన్సర్లపై ప్రజల్లో సరైన అవగాహన కల్పిస్తే.. అవి పెరగకుండా ఆపొచ్చు. ఈ దిశగా పనిచేస్తా. నాకు ఈ అవకాశం ఇచ్చిన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు, అవార్డు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అని తెలిపారు. ఈ సందర్భంగా డా.నోరి దత్తాత్రేయుడిని -మిగతా 2లో

## కోట్ల రూపాయల యాడ్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

పవన్ ను బ్రాండ్ అంబాసడర్ గా తీసుకోవాలనుకున్న టొబాకో కంపెనీ



రూ. 40 కోట్ల ఆఫర్ ఇచ్చిన కంపెనీ
ఆఫర్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,జనవరి 27)

పవర్‌స్టార్ పవన్ కల్యాణ్ అంటే... లక్షలాది మంది యువతకు మోటివేషన్, ఆదర్శప్రాయమైన వ్యక్తి. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ ఉన్న ఆయన, తన నిర్ణయాల్లో ఎప్పుడూ జాగ్రత్తగా ఉంటారు. -మిగతా 2లో

## అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు తేవాలని కోరాం: లావు శ్రీకృష్ణదేవరాయలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,జనవరి 27)

ఏపీకి చెందిన వివిధ అంశాలపై పార్లమెంట్‌లో చర్చించాలని కేంద్రాన్ని కోరామని తెదేపా పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో నిర్వహించిన అఖిలపక్ష భేటీ అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. "ప్రాధాన్యం కలిగిన మూడు జాతీయ అంశాలతో పాటు రాష్ట్రానికి చెందిన అంశాలపై చర్చించాలని కోరాం. ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలు, పదహారేళ్ల పిల్లలపై ప్రభావంపై చర్చించాలని విజ్ఞప్తి చేశాం. ప్రధాని, ముఖ్యమంత్రి సహా కీలక నేతలు 30 రోజులపాటు జైల్లో ఉంటే పదవిని కోల్పోయే బిల్లుపైనా చర్చించాలని కోరాం. రాష్ట్ర విభజన తర్వాత అమరావతిని ఆంధ్రప్రదేశ్‌కు -మిగతా 2లో

## 29న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు వర్ధంతి వేడుకలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

ప్రముఖ గాయనీ గాయకులచే సినీ సంగీత విభావరి, గజల్స్ గానామృతం అక్కినేని కళాపరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు 13వ వర్ధంతి వేడుకల బ్రోచర్లు పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య ఆవిష్కరించారు. అక్కినేని వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. అక్కినేని కళాపరిషత్ అధ్యక్షుడు కళ్ళగుంట కృష్ణయ్య మాట్లాడుతూ ఈనెల 29వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటల నుండి ఒంగోలులోని సివిఎన్ రీడింగ్ రూమ్ ఆవరణలో ప్రముఖ గాయనీ గాయకులచే అక్కినేని నటించిన సినిమాల్లోని పాటలతో సినీ సంగీత విభావరి, గజల్ శ్రీనివాస్ చే గజల్స్ విభావరి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రముఖ గజల్ గాయకుడు, ట్రిపుల్ గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ గ్రహీత గజల్ మాస్ట్రో గజల్ శ్రీనివాస్‌కి నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు-2026 అవార్డు ప్రదానం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, నగర కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు, కాకతీయ సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ చందమామ హాస్పిటల్ డాక్టర్ కె మురళీధర్‌రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు శిద్దా సూర్యప్రకాశరావు, తదితరులు పాల్గొంటారని తెలిపారు. బ్రోచర్ ఆవిష్కరణలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వేంకట శ్రీనివాసులు, అక్కినేని కళాపరిషత్తు ఉపాధ్యక్షులు తొట్టెంపూడి కృపారావు పాల్గొన్నారు. అక్కినేని అభిమానులు, పాతపాటల ప్రియులు, ఘంటసాల మాస్టర్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని నట సామ్రాట్ అక్కినేని నాగేశ్వరావు వర్ధంతి వేడుకలను విజయవంతం చేయవలసిందిగా కోరారు.

## 31న రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ బాపట్లకు రాక

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 27)

ఈ నెల 31, ఫిబ్రవరి 1 తేదీల్లో రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ అలపాటి సురేష్ కుమార్ బాపట్ల జిల్లా కు రావడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 31, ఫిబ్రవరి 1న రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా గ్రామీణ విలేకరుల పునఃశ్చరణ తరగతులు బాపట్ల పట్టణంలోని కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం నందు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ ఈనెల 31న ఉదయం 7 గంటలకు విజయవాడ నుండి రోడ్డు మార్గాన బాపట్ల పట్టణంలోని వ్యవసాయ కళాశాల అతిథి గృహానికి చేరుకుంటారు. అనంతరం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం ఐదున్నర గంటల వరకు మరియు ఫిబ్రవరి 1 ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు కమ్మ జన సేవా సమితి కళ్యాణ మండపం నందు నిర్వహించే బాపట్ల జిల్లా గ్రామీణ విలేకరుల పునర్చన తరగతుల నిర్వహణ కార్యక్రమంలో పాల్గొని ఫిబ్రవరి 1న సాయంత్రం 6 గంటలకు బాపట్ల నుండి రోడ్డు మార్గాన బయలుదేరి రాత్రి 8 గంటలకు విజయవాడ చేరుకుంటారని జిల్లా కలెక్టర్ అప్రకటనలో తెలిపారు.

## రాజ్యాంగం విలువలు మరచిన ప్రభుత్వాలు

**మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్నమైనది**

**రాజ్యాధికారానికి దళిత బహుజనులు సన్నద్ధం కావాలని పిలుపు**

**దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్**



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో అనేక చోట్ల రాజ్యాంగ విలువలు మరిచారని దళిత మహాసభ రాష్ట్ర అధ్యక్షులు మాచవరపు జూలియన్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. మంగళవారం ఒంగోలు అంబేద్కర్ గ్రంధాలయం ఆవరణలో దళిత మహాసభ ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూల్యం చెల్లించుకునే సమయం ఆసన్న మైనదని హెచ్చిరిస్తున్నా మన్నారు. రాజ్యాధికారం కోసం దళిత బహుజనులు ఏకం కావాలని అన్నారు. రాజ్యాంగం అమలు కావాలన్న, దళిత గిరిజనుల పై దాడులు ఆగాలన్నా, ఆర్ధికంగా, రాజకీయంగా ఎదగాలన్నా దళిత బహుజనులు రాష్ట్రంలో ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదిగేందుకు దళిత బహుజనులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో దళిత మహాసభ రూపొందిస్తున్న రాజ్యాధికార ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపు నిస్తున్నామని అన్నారు. సమావేశంలో దళిత సంఘాల ఐక్య వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ చప్పిడి వెంగళరావు, సీనియర్ దళిత నాయకులు కొండమూరి ప్రకాష్, లక్కెపోగు వెంకటరావు, ఏరిచర్ల సాంయెల్ జాన్ పాల్గొన్నారు.

**మొదటిపేజీ తరువాయి**

## మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీలో మార్పులు రావాలి

**దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్**

దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసిందే టీడీపీ అని లోకేశ్ గుర్తుచేశారు. “1983లోనే రూ.2కే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, మహిళలకు ఆస్తి హక్కు వంటివి ఎన్టీఆర్ తెచ్చారు. ఆయన స్ఫూర్తితో సంక్షేమం, అభివృద్ధిని జోడెద్దుల బండిలా చంద్రబాబు ముందుకు నడిపిస్తున్నారు. దేశంలో అభివృద్ధి, సంక్షేమానికి బ్రాండ్ అంబాసిడర్ ఆయనే. 75 ఏళ్ల వయసులో కూడా ఆయనలో ముగ్గురు 25 ఏళ్ల యువకులు ఉన్నారు. నిత్యం ప్రజల గురించే ఆలోచిస్తారు” అని కొనియాడారు.

**కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి బ్రాండ్ అంబాసిడర్లు టీం 11**

చంద్రబాబు ముందుచూపు వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తున్నాయని లోకేశ్ తెలిపారు. 1995లో ఐటీ గురించి మాట్లాడితే ఎగతాళి చేశారని, కానీ నేడు సైబరాబాద్ వల్లే లక్షలాది కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. “మన నాయకుడు అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ అయితే, కల్తీ నెయ్యి, కోడికత్తి, కల్తీ మద్యానికి ‘టీం 11’ బ్రాండ్ అంబాసిడర్లు” అంటూ గత వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఆర్సెలార్ మిట్టల్, గూగుల్ వంటి సంస్థలు ఏపీకి రావడానికి చంద్రబాబుపై ఉన్న నమ్మకమే కారణమన్నారు.

**ఒక్క పెన్షన్ లకే ఏడాదికి రూ.30వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం**

ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటున్నామని లోకేశ్ తెలిపారు. “దేశంలో ఎక్కడా లేనివిధంగా రూ.4 వేల పెన్షన్ ఇస్తున్నాం. వికలాంగులకు రూ.6 వేలు, మంచానికే పరిమితమైన వారికి రూ.15 వేలు అందిస్తున్నాం. ఒక్క పెన్షన్లకే ఏడాదికి రూ.30 వేల కోట్లు ఖర్చు చేస్తున్నాం. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, 150 రోజుల్లో 16 వేల డీఎస్సీ పోస్టుల భర్తీ వంటివి పూర్తిచేశాం” అని వివరించారు.

**చేసిన పనులు చెప్పుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది**

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ నేతలపై ఉందని లోకేశ్ సూచించారు. “మనం పనులు చేయడం ఎంత ముఖ్యమో, చేసిన పనులను చెప్పుకోవడం కూడా అంతే ముఖ్యం. పెన్షన్ చరిత్రను ప్రజలకు వివరించాలి. రూ.200 ఉన్న పెన్షన్?ను మనమే రూ.2 వేలు చేసి, ఇప్పుడు రూ.4 వేలకు పెంచామని స్పష్టంగా చెప్పాలి” అని ఆయన పిలుపునిచ్చారు.

**గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్ బ్యూరో వరకు ఎదగాలి**

పార్టీలో అంతర్గత సంస్కరణల ఆవశ్యకతను లోకేశ్ నొక్కిచెప్పారు. “పార్టీలో ప్రతి పదవికి టర్మ్ లిమిట్ ఉండాలి. ఒకే వ్యక్తి ఒక పదవిలో రెండుసార్లు కంటే ఎక్కువ ఉండకూడదు. వారు ప్రమోట్ కావాలి. ఒక సామాన్య గ్రామ పార్టీ అధ్యక్షుడు పొలిట్?బ్యూరో వరకు ఎందుకు రాకూడదు? దీనికోసం పొలిట్?బ్యూరోలో పోరాడాను” అని తెలిపారు.

**రాజకీయాల్లో యువతను ప్రోత్సహించాల్సిన బాధ్యత మనపై ఉంది**

మహానాడులో తీర్మానించిన ‘ఆరు శాసనాలను’ పార్టీ నాయకులు తప్పనిసరిగా పాటించాలని లోకేశ్ ఆదేశించారు. కార్యకర్తలకే పెద్దపీట వేయాలని, యువతను రాజకీయాల్లోకి ప్రోత్సహించాలని, సామాజిక న్యాయం పాటించాలని, మహిళలను గౌరవించాలని సూచించారు. అన్నదాతకు అండగా నిలుస్తూ, తెలుగుజాతి కీర్తిని విశ్వవ్యాప్తం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పార్టీ శ్రేణులకు ఉద్బోధించారు.

## భారత్-ఈయూ మధ్య కుదిరిన ట్రేడ్ డీల్: మోదీ ప్రకటన

సమన్వయానికి నిదర్శనం. ప్రపంచ జీడీపీలో ఇండియా, ఈయూ ఉమ్మడి వాటా 25శాతం. ప్రపంచవాణిజ్యంలో ఇది మూడోవంతుకు సమానం. ఈ డీల్? ఇరువర్గాల మధ్య వాణిజ్యాన్ని పెంపొందించడమేగాకుండా.. ప్రజాస్వామ్యం, చట్టబద్ధపాలనపై మన నిబద్ధతను బలోపేతం చేస్తుంది” అని మోదీ వెల్లడించారు. ఈ ప్రకటన అనంతరం హైదరాబాద్ హౌస్‌లో మోదీ, యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఐరోపా కమిషన్ అధ్యక్షురాలు ఉర్సులా వాన్?డెర్ లెయన్ సమావేశమయ్యారు. వారు ఇండియా-ఈయూ శిఖరాగ్ర సదస్సులో పాల్గొన్నారు.

ఇక ఈ ఎనర్జీ వీక్‌లో భాగంగా ప్రపంచవ్యాప్తంగా దాదాపు 150 దేశాలకు చెందిన ప్రతినిధులు గోవాకు వచ్చారు. “మీరంతా ఇంధన భద్రత, సుస్థిర భవిష్యత్తు గురించి మాట్లాడేందుకు భారత్?కు వచ్చారు. మా వద్ద భారీ రిఫైనింగ్ సామర్థ్యాలు ఉన్నాయి. ఈ విషయంలో మేం ప్రపంచంలోనే రెండో స్థానంలో ఉన్నాం. త్వరలో నంబర్‌వన్ స్థానానికి చేరుకుంటాం” అని వెల్లడించారు.

## ఉగ్రవాదాన్ని చట్టబద్ధం చేసేందుకు పాక్ పన్నాగం: భారత్ మండిపాటు

పాక్ ప్రతిసారీ భారత్‌కు, దేశ ప్రజలకు హాని కలిగించడమే అజెండాగా పెట్టుకుందని మండిపడ్డారు. ఈ సందర్భంగా పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి, ఆ తర్వాత భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని హరీశ్ పునరుద్ఘాటించారు. భారతదేశ అంతర్గత విషయాలపై వ్యాఖ్యానించే హక్కు పాక్‌కు లేదన్నారు. 65ఏళ్ల క్రితం విశ్వాసం, స్నేహస్ఫూర్తితో భారత్ సింధూ జలాల ఒప్పందం చేసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. కానీ, పాక్ ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ.. ఒప్పందాన్ని ఉల్లంఘించిందన్నారు. అందుకే భారత్ ఆ ఒప్పందాన్ని నిలిపివేసిందన్నారు.

## త్వరలో విద్యుత్ శాఖలో ఉద్యోగాల భర్తీ: మంత్రి గొట్టిపాటి

సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలపై భారం పడకుండా నిరంతరాయంగా విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామన్నారు. గత జగన్ ప్రభుత్వం ప్రజలపై రూ.30 వేల కోట్ల భారం వేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.

## క్యాన్సర్‌పై పోరాటానికి ‘పద్మభూషణ్’ స్ఫూర్తినిచ్చింది

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి, రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (బీఐఏసీహెచ్‌అండ్ ఆర్ఐ) ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ ఘనంగా సన్మానించారు. బీఐఏసీహెచ్ అండ్ ఆర్ఐ ట్రస్టు బోర్డు సభ్యుడు జేఎస్ఆర్ ప్రసాద్, సీఈవో డా.కె.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కృత్రిమ స్వరపేటికతో జాతీయ గీతాలాపన

ఈ ఆసుపత్రిలో చికిత్సలో భాగంగా కృత్రిమ స్వరపేటికలను అమర్చుకున్న 75 మందికిపైగా రోగులు సోమవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆసుపత్రిలో జాతీయ గీతాలాపన చేశారు. లండన్‌కు చెందిన ‘వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్’ సంస్థ.. దీన్ని ప్రపంచ రికార్డుగా గుర్తించి ధ్రువపత్రం అందించింది.

## దేశ రాజకీయాల్లో ‘యువగళం’ పాదయాత్ర పెను సంచలనం: ఎంపీ వేమిరెడ్డి

విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించేందుకు మంత్రిగా లోకేశ్‌అన్నివిధాలా ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. భారీ పెట్టుబడులను ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారన్నారు. బీద రవిచంద్ర మాట్లాడుతూ.. లోకేశ్ పాదయాత్ర ఏపీ రాజకీయాలకు గేమ్ ఛేంజర్ అని చెప్పారు. 97 నియోజకవర్గాల్లో ‘యువగళం’ కొనసాగిందని.. అందులో 90 చోట్ల కూటమి ఎమ్మెల్యేలు గెలుపొందారని తెదేపా నేత కోటంరెడ్డి గిరిధర్?రెడ్డి అన్నారు.

## కోట్ల రూపాయల యాడ్ ను తిరస్కరించిన పవన్ కల్యాణ్

తన ఆలోచనలకు, నమ్మే సిద్ధాంతాలకు అనుగుణంగానే తాజాగా ఆయన రూ.40 కోట్ల టొబాకో బ్రాండ్ యాడ్ ఆఫర్‌ను సింపుల్‌గా తిరస్కరించి అందరినీ మెప్పించారు.

వివరాల్లోకి వెళితే, ఒక ప్రముఖ టొబాకో కంపెనీ పవన్ కల్యాణ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా తీసుకోవాలని భావించి, ఆయనకు భారీ ఆఫర్ ఇచ్చింది. రూ.40 కోట్లు ఇవ్వడానికి సిద్ధపడింది. కానీ పవన్ కల్యాణ్ ఒక్క నిమిషం కూడా ఆలోచించకుండా “నో” చెప్పేశారు. ఆయనకు టొబాకో, సిగరెట్ వంటి హానికర ఉత్పత్తుల యాడ్?లు చేయడం అసలు ఇష్టం లేదు. ఎందుకంటే ఆయన యువత ఆరోగ్యం, శ్రేయస్సు గురించి ఎప్పుడూ స్పృహతో ఉంటారు. ఈ నిర్ణయం తర్వాత సోషల్ మీడియాలో “మా హీరో కోట్లు ఇచ్చినా తప్పు చేయడు” అనే కామెంట్స్ వెల్లువెత్తుతున్నాయి. పవన్ కల్యాణ్ ఇప్పటికే ఆరోగ్యం, యోగా, ఫిట్‌నెస్‌పై అవగాహన కల్పించే కార్యక్రమాల్లో భాగస్వామి అవుతున్నారు.

## అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు తేవాలని కోరాం: లావు శ్రీకృష్ణదేవరాయలు

రాజధానిగా నిర్ణయించారు. కానీ.. వైకాపా ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాజధాని లేకుండా చేసింది. ఏపీ రాజధానిగా అమరాతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఈ సమావేశాల్లోనే తీసుకురావాలని కోరాం. పూర్వోదయ పథకం కింద వీలైనన్ని ఎక్కువ నిధులు రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులకు ఇవ్వాలని.. నదుల అనుసంధానానికి సహకరించాలని విజ్ఞప్తి చేశాం. పొగాకు కొనుగోళ్ల సమస్యను పరిష్కరించాలని అఖిలపక్ష భేటీలో ప్రస్తావించాం” అని లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు.

## పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేద్దాం... పడగొట్టినవి నిలబెడదాం

కార్యాలయంలో 10 జిల్లాలను ఉద్యాన కేంద్రాలుగా మార్చే సమీకృత అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ఉన్నతాధికారులతో ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

**20 ప్రాజెక్టుల పూర్తికి ప్రణాళికలు**

గత ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, అనేక ప్రాజెక్టులను పెండింగ్?లో పెట్టిందని ఈ సమావేశంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, పయ్యావుల కేశవ్ ప్రస్తావించారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి, 10 జిల్లాల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. తక్కువ నిధులతో త్వరగా పూర్తయ్యే వాటికి తొలి ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఈ ఏడాదిలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని, గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టు పునరుద్ధరణకు వెంటనే ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. గాలేరు-నగరి ద్వారా కృష్ణా జలాలను కడప వరకు తీసుకెళ్లే అంశంపై దృష్టి సారించాలన్నారు. మొత్తంగా 20కి పైగా ప్రాజెక్టులను పూర్తి చేయడం ద్వారా కొత్తగా 8.87 లక్షల ఎకరాల ఆయకట్టుకు, మరో 4.30 లక్షల ఎకరాల స్థిరీకరణకు నీరందించవచ్చని అధికారులు సీఎంకు వివరించారు. ఇదే సమయంలో ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ ప్రాజెక్టులు చేపట్టాలని, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తయితే గోదావరి జలాలను ఉత్తరాంధ్ర వరకు తీసుకెళ్లి, పోలవరం-వంశధార నదుల అనుసంధానం చేపట్టవచ్చని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

**ప్రపంచస్థాయి ఉద్యాన హబ్‌గా రాయలసీమ**

ఈ ప్రాజెక్టులు పూర్తయితే రాయలసీమ, ప్రకాశం, మార్కాపురం జిల్లాల్లో ఉద్యాన పంటల సాగు గణనీయంగా పెరుగుతుందని మంత్రి అచ్చెన్నాయుడు అభిప్రాయపడ్డారు. గ్లోబల్ మార్కెట్‌లో డిమాండ్‌కు అనుగుణంగా 500 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తులను పండించడమే లక్ష్యంగా పెట్టుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్రంలోని 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు, 303 మండలాల్లో ఉద్యాన పంటల అభివృద్ధికి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు. మూడేళ్లలో ఉద్యాన సాగు విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 14.41 లక్షల హెక్టార్లకు పెంచేలా ప్రణాళికలు రూపొందించారు. దుబాయ్‌కి చెందిన డీపీ వరల్డ్ సంస్థ ఏపీలో ఉద్యాన క్లస్టర్ ఏర్పాటుకు ముందుకొచ్చిందని సీఎం వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఎకోసిస్టమ్ అభివృద్ధి చేయాలని, ఇందుకు అవసరమైన గ్రామీణ రహదారుల నెట్‌వర్క్, లాజిస్టిక్స్, మార్కెట్, గ్లోబల్ కనెక్టివిటీపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఈ బృహత్తర ప్రణాళికల అమలుకు పూర్వోదయ, సాస్కి, రాష్ట్ర ప్రభుత్వ నిధులను సమన్వయం చేసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, పోర్ట్ కనెక్టివిటీ, గోదాములు, కోల్డ్ చైన్ వంటి మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## బొల్లా బాధ్యతగా వ్యవహరించాలి

### జీడిసిసిబి చైర్మన్ మక్కెన మల్లిఖార్జునరావు

### నాలుగు పార్టీలు మారింది నీవు కాదా

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మసిపూసి మారేడు కాయ చేసినట్లు అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని, ఇప్పటికైనా ఆయన పద్ధతి మార్చుకొని బాధ్యతగా మెలగాలని జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు హితవుపలికారు. వినుకొండ పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగు పార్టీలు మారిన బొల్లా బ్రహ్మనాయుడు పార్టీల మార్పు గురించి పదే పదే మాట్లాడటం నవ్వులాటగా ఉందని ఎద్దేవా చేశారు. ఏడుపదుల వయస్సు దాటిన మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు రెండు సార్లు స్టంట్లు వేయించుకొని ఇలా ఆవేశపడితే ఎలా అంటూ మక్కెన ప్రశ్నించారు. బొల్లా బ్రహ్మనాయుడు ఆరోగ్య రీత్యా ఆవేశాన్ని తగ్గించుకోవాలంటూ ఆయన సలహా ఇచ్చారు. పరిగెట్టు పరిగెట్టు అని మమ్ములని పిలిచి తీరా నీకు ఏమైనా అయితే ఆ నింద మా మీద వేస్తారు అంటూ ఘాటుగా స్పందించారు మక్కెన. తాను భూ ఆక్రమణలు చేశానని బ్రహ్మనాయుడు విమర్శలు గుప్పించటంపై స్పందించిన మక్కెన కోటప్పనగర్, చాట్రగడ్డపాడు, జంగాలపల్లి వద్ద ఎక్కడైనా సెంటు భూమి అయినా ఆక్రమణ జరిగినట్లు చూపాలని సవాల్ విశిరారు. ఆక్రమణలు నిజమైతే బొల్లా నిరూపించాలని సూచించారు. సుదీర్ఘ రాజకీయ జీవితంలో తాము తప్పులు చేసి ఉంటే ప్రజలు ఆదరిస్తారా? అంటూ ప్రశ్నించిన మక్కెన స్వలాభం కోసం బొల్లా బ్రహ్మనాయుడు చేస్తున్న విమర్శలను తాము పట్టించుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులుపై పదే పదే తప్పుడు ఆరోపణలు చేస్తున్న బ్రహ్మనాయుడు ప్రజలు మూడు పర్యాయాలు ఆంజనేయులును గెలిపించారంటే ఆయన తప్పు చేస్తారా అని ప్రశ్నించారు. మేము స్వతహాగా వ్యాపారాలు చేస్తామని, చేపల చెరువులకు పెట్టుబడులు పెట్టడం, వ్యాపారం చేస్తామని దానిని చూపి ఏదో తప్పు జరిగినట్లు అవాస్తవాలు ప్రచారం చేయటం బొల్లాకు తగదని హితవుపలికారు. కూటమి ప్రభుత్వంలో రైతులకు అవసరం మేరకు ఎరువులు అందించామని, రైతులకు ఎక్కడా ఇబ్బంది లేదని, బాధ్యతగల ప్రభుత్వంలో ప్రజలు సంతోషంగా ఉన్నారని మక్కెన స్పష్టం చేశారు నాయకులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
28.01.26 బుధవారం


# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

### పార్టీ బలోపేతానికి పటిష్టమైన వ్యవస్థ అవసరం
### యువగళం ఏపీ రాజకీయాల్లో గేమ్ చేంజర్
### టీడీపీ పార్లమెంట్ కమిటీ శిక్షణ తరగతుల్లో ఎమ్మెల్యే ఏలూరి

**(షణ్ముఖ వెలుగు, పర్చూరు, జనవరి 27)**





తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలమని, క్రమశిక్షణతో అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే పార్టీకి ప్రాణమని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ కమిటీ శిక్షణా తరగతుల కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ బలోపేతం కావాలంటే జిల్లా స్థాయి నుంచే పటిష్టమైన వ్యవస్థను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పార్టీకి ఒక సైన్యాధిపతి లాంటివాడని పేర్కొంటూ, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల మధ్యే ఉండాలని, ప్రజల సమస్యలే మన అజెండాగా ఉండాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల జీవన స్థితిగతులను గణనీయంగా మారుస్తున్నాయని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు. గత ఐదేళ్ల అస్తవ్యస్త పాలన కారణంగా సరైన రహదారులు, మౌలిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, నాటి ప్రభుత్వాల తప్పిదాల వల్లే నేడు కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. పరిపాలనా దక్షత కలిగిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఆ సమస్యలను క్రమంగా పరిష్కరిస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలిపే దిశగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు. రాష్ట్రం ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆర్థిక సంక్షోభ పరిస్థితుల్లో అనుభవజ్ఞుడైన నాయకుడు సీఎం చంద్రబాబు నాయుడే రాష్ట్రానికి అవసరమని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ స్పష్టమైన దృష్టితో పాలన సాగిస్తున్నారని ప్రశంసించారు. రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే శక్తి ఆయన నాయకత్వానికే ఉందని ప్రజలు విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు. మంత్రి నారా లోకేష్ పనితీరు ప్రజల్లో విశేష ఆదరణ పొందుతోందని తెలిపారు. యువ నాయకుడిగా ఆధునిక ఆలోచనలతో ప్రజలకు అందుబాటులో ఉంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల వరకు తీసుకెళ్లడంలో లోకేష్ కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. యువగళం పాదయాత్రకు నేటితో మూడు సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే ఏలూరి పాల్గొన్నారు. యువగళం పాదయాత్ర ఏపీ రాజకీయాల్లో గేమ్‌చేంజర్‌గా (తరువాయి 4లో...)

# బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పని చేయండి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్





**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జనవరి 27)**

బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పనిచేయండి, ప్రజలకు మంచి సేవలు అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. యద్దనపూడి మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. కార్యాలయం అపరిశుభ్రంగా ఉండడంపై అసహనం వ్యక్తం చేశారు. పూర్తిగా దెబ్బ తిన్న ఫర్నిచర్ ను మూడు గదులలో నిరుపయోగంగా ఉంచడం ఏమిటని ప్రశ్నించారు. ఒకవైపు స్లాబ్ పెచ్చులు ఊడడం, పనికిరాని వస్తువులు, చెత్త ఆయా గదులలో ఉండడం, కనీసం వెలగకపోవడంపై నిలదీశారు. మీ ఇంటిని ఇలానే ఉంచుకుంటారా,.. ఇంత నిర్లిప్తంగా ఉంటే ప్రజలకు ఎలా సేవలందిస్తారని అసంతృప్తి వ్యక్తం చేశారు. జనరేటర్ ఉండి మరమ్మతులు చేసుకోలేకపోవడం ఏమిటని ప్రశ్నించారు. కార్యాలయంలో ఉద్యోగుల కేటాయింపు హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సీటు వద్దకు వెళ్లి ఎవరెవరు ఏ పని చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. వెబ్ ల్యాండింగ్ ద్వారా భూముల విభజన, యజమానుల పేర్ల మార్పులను ఆయన పరిశీలించారు. వెబ్ ల్యాండ్ లో వచ్చిన అర్జీల పరిశీలన, పరిష్కారంపై కలెక్టర్ ఆరా తీశారు. రికార్డుల గదిని తెరిపించి దస్త్రాలను పరిశీలించారు. ఐ విఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వ్యతిరేకత 60శాతం, సంతృప్తి స్థాయి 40శాతం మాత్రమే ఉండడంపై ఆరా తీశారు. ఆర్ ఓ ఆర్ అడంగల్ సేవల్లో బాపట్ల జిల్లాలో చివరగా ఉందని కలెక్టర్ అన్నారు. గడిచిన నెలలో ఆన్ లైన్ ద్వారా నమోదైన అర్జీని పరిశీలించారు. సర్వేనెంబర్ 243లోని 11.50 ఎకరాల భూమి విభజన చేయాలని నమోదైన దరఖాస్తును పరిశీలించారు. వెబ్ ల్యాండ్‌లో 1,055,1,056 కింద ఉన్న సదర్ భూమికి విచారణ జరిపిన దస్త్రాలను బయటికి తీసి విచారించారు. భూమిని క్షేత్రస్థాయి పరిశీలన చేయకుండా, దరఖాస్తుదారుని సంప్రదించకుండా, విచారణ చేయకుండా ఎలా వెబ్ ల్యాండ్ లో ఎక్కించారని నిరదీశారు. తహసిల్దార్ కె రవి కుమార్, ఉప తహసిల్దార్, ఆర్ ఐ లు క్షేత్రస్థాయిలో విచారణ జరపకుండా ఎలా సంతకాలు చేశారని ప్రశ్నించారు. రెవిన్యూ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న జ్యోతి క్షేత్ర పరిశీలన చేయకపోవడంపై మందలించారు. ఐ వి ఆర్ ఎస్ లో ఎన్ని ప్రశ్నలు (తరువాయి 4లో...)

# రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)**



రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసువడంతో పాటు ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని సిసిఎల్ఏ ప్రత్యేక కార్యదర్శి జయలక్ష్మి జిల్లా కలెక్టర్లకు సూచించారు. విజయవాడ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి మంగళవారం రెవెన్యూ క్లినిక్స్ మరియు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం, పిజిఆర్ఎస్), మ్యుటేషన్లు, ల్యాండ్ క్లాసిఫికేషన్, జీరో నంబర్ ఖాతాలు, జీరో ఎక్స్టెంట్ ఖాతాలు, జాయింట్ ఎల్పిఎంలు, రీ సర్వే, పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీసీఎల్ఏ, స్పెషల్ సిఎస్ జయలక్ష్మి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రెవెన్యూ సమస్యలపై వచ్చిన అర్జీలను ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలన్నారుసమస్య పరిష్కారం కాని యెడల ఎందువలన సమస్య పరిష్కారం కాలేదో సంబంధిత అర్జీదారునికి అర్థమైలా వివరించేలా చూడాలన్నారు. జిల్లాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం పటిష్టంగా నిర్వహించేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ద చుపాలన్నారు. రెవిన్యూ దస్త్రాల డిజిటలైజేషన్ ప్రక్రియ, రీ సర్వే, ఆర్ఓఆర్ పట్టాల సమస్యల పరిష్కారం, ఐవిఆర్ ఎస్ ద్వారా ప్రజల నుంచి వస్తున్న స్పందన, అభిప్రాయాలు అనుకూలంగా ఉండేలా అధికారులు పనిచేయాలని పలు సూచనలు చేశారు. ఒంగోలు జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, సర్వే ల్యాండ్ రికార్డ్స్ డిడి గౌస్ భాషా, కలెక్టరేట్ ల్యాండ్ సెక్షన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. (తరువాయి 4లో...)

# పంచాయతీ సేవల పై నూరు శాతం ప్రజల సానుకూలతే లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, జనవరి 27)**

పంచాయతీ సేవల పై ప్రజా సానుకూలత వంద శాతం సాధించుటకు యంపిడిఓలు, పంచాయతీ సెక్రటరీలు, ఏపియం లు సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ నుంచి ప్రజా సానుకూలత, స్వచ్ఛ్ భారత్ మిషన్, ఓడిఎఫ్, అన్నా క్యాంటీన్, శానిటేషన్, ఇంటింటి నుండి చెత్త సేకరణ వంటి అంశాల పై జిల్లా పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా, సాంఘిక సంక్షేమ శాఖ, గిరిజన సంక్షేమ, డిఎల్‌పిఓలు, డిఈఈ ఆర్డబ్ల్యూఎస్, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఏపీఓలు, ఏపియం, పంచాయతీ సెక్రటిరీలతో జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 19 శాఖల ద్వారా ప్రజలకు అందుతున్న పంచాయతీ సేవల పై ప్రజా సానుకూలత ను వంద శాతం సాధించుటకు యంపిడిఓలు, (తరువాయి 4లో...)



# సేవకు సత్కారం

### సుదీర్ఘ కాలంగా జిల్లా ప్రజలకు సేవలందించిన డిపిఓ వెంకటేశ్వరరావు
### గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు
### మార్కాపురం జిల్లాలో శకటాల ప్రదర్శనలో పంచాయతీరాజ్ విభాగం మొదటి బహుమతి కైవసం
### డిపిఓకు అభినందనలు తెలియజేసిన మార్కాపురం డివిజన్‌లోని ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారులు

**(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 27)**

సేవ చేసే వారిని ప్రభుత్వం ఎప్పుడూ గుర్తిస్తూ ఉంటుంది. ఆ కోవలోకే మన ప్రకాశం, మార్కాపురం జిల్లాల జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు వస్తారు. జిల్లా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను ఉత్తమ జిల్లా అధికారిగా ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చేతుల మీదుగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందుకున్నారు. బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్గా పని చేస్తూ ప్రకాశం, మార్కాపురం జిల్లాల జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలుచేపట్టిన నాటి నుంచి జిల్లాలో శానిటేషన్, ఇతర అంశాల పై ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లా ప్రజలకు (తరువాయి 4లో...)

# బాధ్యతలు గుర్తించి పద్ధతిగా పని చేయండి



ఉంటాయో కూడా తెలియకుండా ఎలా పనిచేస్తున్నారని తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విఆర్ఓ కోటేశ్వరరావు నిబంధనల ప్రకారం సంతకాలు చేయకపోవడంపై ఫోన్ ద్వారా మాట్లాడారు. నిర్లిప్తంగా పనిచేస్తే ఉపేక్షించేది లేదన్నారు. వెంటనే సంబంధిత దరఖాస్తుదారుడైన ఆ భూమి యజమాని యద్దనపూడి మండలం యద్దన్నపూడి గ్రామానికి చెందిన యడ్లపల్లి వీరాంజనేయులుతో ఫోన్ లోనే కలెక్టర్ మాట్లాడారు. ఈ పనికి ఎంత ఖర్చు అయ్యింది, ఎక్కడ దరఖాస్తు చేసుకున్నారు. ఎవరిని సంప్రదించారంటూ ఆరా తీశారు. రెవెన్యూ అధికారులు, సిబ్బంది పనితీరు మార్చుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. 15 రోజుల్లో మీ విధులపట్ల అవగాహన పొంది, ప్రజలకు మంచి సేవలు అందించాలన్నారు. లేకుంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం నిబంధనలను అనుసరించి నిబద్ధతతో పనిచేయాలని ఆయన సూచించారు.

## సమస్యల పరిష్కారానికి ప్రతి న్యాయవాది ప్రయత్నం చేయాలి

ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి రాజ్యలక్ష్మి




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

మధ్యవర్తిత్వం అనే ప్రక్రియ ద్వారా ఇరు వర్గాల ఆమోదంతో సమస్యల పరిష్కారానికి శిక్షణ పొందిన ప్రతి ఒక్క న్యాయవాది ప్రయత్నం ప్రయత్నం చేయాలని ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్ టి రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం పట్టణంలోని జిల్లా న్యాయస్థానం ప్రాంగణంలో మీడియేషన్ అనే అంశం మీద న్యాయవాదులకు నిర్వహించిన 40 గంటల శిక్షణా కార్యక్రమంను న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ మీడియేషన్ అనేది ఇరువర్గాలు గెలిచినట్టే అనే ప్రక్రియని ఇందులో ఎవరు ఓడిపోరని ఇరువర్గాలు గెలిచినట్టే భావించబడతారని ఈ అవకాశాన్ని న్యాయస్థానాల్లో పెండింగ్లో ఉన్న వ్యాజ్యాలలో కక్షిదారులు ఉపయోగించుకొని తమ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శాశ్వత లోక్ అదాలత్ చైర్మన్ తిరుమలరావు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి, ఇన్చార్జ్ కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఎస్ హేమలత, షేక్ ఇబ్రహీం షరీఫ్ మధ్యవర్తిత్వం శిక్షకులుగా, న్యాయవాదులు ఓ పద్మా, ఓ అరుణాచలం పాల్గొన్నారు.

## మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దార్ల సందీప్‌కు ఉత్తమ అవార్డు

(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, జనవరి 27)



హనుమంతునిపాడులోని ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ దార్ల సందీప్ కి 77 గణతంత్ర దినోత్సవ సందర్భంగా మార్కాపురం జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులు చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ సందీప్ మాట్లాడుతూ వైద్యవృత్తిలో పనిచేస్తున్న తనకు తాను చేస్తున్న సేవలను గుర్తించి ఉత్తమ అవార్డు ప్రకటించడం అభినందనీయమని, జాయింట్ కలెక్టర్ పి శ్రీనివాసులుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ తరపున నిత్యావసర సరుకులు అందజేత




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

స్థానిక ఒంగోలు వాసి శ్రీ నరసింహారావు వారి సతీమణి సుబ్బులు కుటుంబ పరిస్థితి బాగులేనందున కుటుంబ పోషణ కష్టంగా ఉన్నందున ప్రకాశంజిల్లా విశ్వబ్రాహ్మణ పురోహిత పరిషత్ తరపున మొట్ట మొదటి సేవా కార్యక్రమాన్ని ప్రారంభించడం విశేషం. ఆ కుటుంబానికి జాళ్లపాలెం శ్రీ కొత్తపల్లి వీరబ్రహ్మయ్య స్వామి ఆలయం పురోహితులు బ్రహ్మశ్రీ కొత్తపల్లి శివాచార్యులు సహకారంతో రైస్ బ్యాగ్, నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. ఈ సేవ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా పురోహిత పరిషత్ అధ్యక్షులు పోతులూరి శివబ్రహ్మాచార్యులు, కోశాధికారి బ్రహ్మశ్రీ నూతక్కి శివకృష్ణమాచార్యులు, పురోహితబ్రహ్మ బ్రహ్మశ్రీ సన్నమూరి గిరిధరాచార్యులు, సంఘ శ్రేయోభిలాషి బ్రహ్మశ్రీ నూతలపాటి శివప్రసాదరావు, బ్రహ్మశ్రీ కొత్తపల్లి సాయిబాబు, రేపటి పౌరులు పోతులూరి శశాంక్, తదితరులు పాల్గొన్నారు. సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదములు తెలిపారు.

## పంచాయతీ సేవల పై నూరు శాతం ప్రజల సానుకూలతే లక్ష్యం

పంచాయతీ సెక్రటరీలు, ఏపియంలు సమన్వయంతో పని చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెంచన్లు పంపిణీ పై ప్రజా సానుకూలతలో యద్దనపూడి మండలం జిల్లా లోని మొదటి స్థానంలో ఉండంతో జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా యంపిడిఓను ఆదేశించారు. మిగిలిన మండలాల అధికారులు యుద్ధనపూడిని ఆదర్శంగా తీసుకొని పని చేయాలని ఆదేశించారు.స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా జరుగుతున్న పనులలో యుద్ధనాపూడి మండలం మొదటి స్థానంలో ఉందని తెలిపారు. చేరుకుపల్లె,అమృతాలూరు మండలాలు చివరలో ఉండంతో ఏమిటి సమస్యని సంభందిత అధికారులను ఆదేశించారు.19 శాఖల ద్వారా జరుగుతున్న క్యాంపియన్ అన్నింటి లోను వేటపాలెం మండల చివరలో ఉందని ఇంప్రూవ్ చేయాలని ఎంపీడీవో ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా పంచాయతీ అధికారి, యల్.ప్రభాకర్ రావ్, గ్రామీణ నీటి సరఫరా శాఖ, ఎస్ఈ అనంతరాజు, డిఆర్డీఏ పి డి సింగయ్య, గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి



## తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే అసలైన బలం

నిలిచిందని పేర్కొంటూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలను ప్రతిబింబిస్తూ ప్రజాచైతన్యమే లక్ష్యంగా ఈ పాదయాత్ర సాగిందని గుర్తుచేశారు. 2023 జనవరి 27న కుప్పం నియోజకవర్గంలోని వరదరాజస్వామి సన్నిధిలో ప్రారంభమైన యువగళం పాదయాత్ర 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు, మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజుల పాటు 3,132 కిలోమీటర్లు కొనసాగిందని తెలిపారు. సోషల్ మీడియా, ప్రత్యక్ష కార్యక్రమాల ద్వారా ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేయాలని సూచించిన ఎమ్మెల్యే, 2029 ఎన్నికలను లక్ష్యంగా పెట్టుకొని ప్రతి బూత్‌ను బలోపేతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహా పలువురు పార్టీ నేతలు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సేవకు సత్కారం

### సుదీర్ఘ కాలంగా జిల్లా ప్రజలకు సేవలందించిన డిపిఓ వెంకటేశ్వరరావు

సుపరిచితులైన వెంకటేశ్వరరావు గతంలో సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్టు అధికారిగా, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా, జిల్లా ప్రజా పరిషత్ అకౌంట్ ఆఫీసర్‌గా, ప్రస్తుతం ఆయన సీనియార్టీ, సమర్థత చూసి ప్రకాశం, మార్కాపురం జిల్లాల జిల్లా పంచాయతీ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. అయినప్పటికీ ఆయన బిసి కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టర్‌గా రెగ్యులర్ విధులు నిర్వర్తిస్తున్నారు. సోమవారం మార్కాపురం జిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో సిద్ధం చేసిన పంచాయతీ రాజ్ శకటానికి సైతం ప్రథమ బహుమతి లభించింది. ఇందుకు ఆయన ప్రత్యేక పర్యవేక్షణే కారణమని పంచాయతీరాజ్ సిబ్బంది చెబుతున్నారు. ఇంతటి విశేష సేవలందించిన ఆయనకు ఉత్తమ జిల్లా అధికారిగా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చేతుల మీదుగా అవార్డును సైతం సొంతం చేసుకున్నారు. ఇటువంటి అధికారులతోనే ప్రజలకు మరిన్ని సేవలు సకాలంలో అందుతాయని పలువురు ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. ఉత్తమ అవార్డు అందుకున్న ఆయనకు మార్కాపురం డివిజన్ పరిధిలోని ఉప మండల పరిషత్ అధికారులు ఆయనకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టండి

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, జనవరి 27)

మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి మంగళవారం ఉదయం రెవెన్యూ క్లినిక్, పిజిఆర్ఎస్, మ్యుటేషన్, రీసర్వే, పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ, కుల ధ్రువీకరణ పత్రాల జారీ వంటి పక్రియ తదితర అంశాలపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, (రెవిన్యూ)సాయి ప్రసాద్, సిసిఎల్ఏ ప్రత్యక ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పాల్గొన్నారు. జిల్లా కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జాయింట్ కలెక్టర్ భావన, జిల్లా సర్వే, భూ రికార్డ్స్ ఏడి అల్తాఫ్, తదితరులు పాల్గొన్నారు.

# బద్వేల్‌లో వైభవంగా మల్లెం కొండేశ్వర స్వామి గొడుగు గిరి ప్రదక్షిణ

### స్వామివారి గొడుగు గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, జనవరి 27)



బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం లో వెలసిన శ్రీ అంకాలమ్మ సమేత మల్లెం కొండేశ్వర స్వామి దేవాలయం తిరుణాల ఫిబ్రవరి 15న వైభవంగా ప్రారంభం కానుంది. గత మూడు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దబోయిన ప్రసాద్ రెడ్డి పలువురు నాయకులు చేతుల మీదుగా మల్లెం కొండేశ్వర స్వామి గొడుగు గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని వారి చేతులమీదుగా ప్రారంభించారు. స్వామి వారి గిరి ప్రదక్షిణం మహోత్సవ కార్యక్రమం బద్వేల్ నియోజకవర్గంలోని గోపవరం, బద్వేల్, మర్రిపాడు, అనంతసాగరం లోని మండలాలలోని సుమారు 54 గ్రామాలు ఒక మున్సిపాలిటీ పరిధిలో ఎనిమిది రోజులు పాటు మల్లెం కొండేశ్వర స్వామి, ఈశ్వర స్వామి వారి గొడుగు గిరి ప్రదక్షణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దేవదాయ శాఖ ఈవో రామలింగారెడ్డి, ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మిరియం మల్లెం కొండయ్య యాదవ్, సెక్రటరీ కొడమల మహిలత తో పాటు పలువులు కమిటీ సభ్యులు తెలిపారు. మంగళవారం అంకాలమ్మ సమేత మల్లెం కొండేశ్వర స్వామి గొడుగు గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నెల్లూరు రోడ్డులోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో ఆర్డిఓ చంద్రమోహన్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. వారికి ఆలయ ప్రాంగణంలో ఈవో రామలింగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించి పలువురికి శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అలాగే అక్కడనుండి స్వామి వారి గొడుగు నాలుగు రోడ్లలో పలు సాంస్కృతిక కార్యక్రమాలతో వైభవంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని నిర్వహించారు, మల్లెం కొండేశ్వర స్వామి గొడుగుకు అడుగడుగున భక్తులందరూ భక్తిశ్రద్ధలతో స్వామివారికి కాయ కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి మెరమణి వెంబటి కోలాటం ప్రత్యేక డంపు వాయిద్యాలు, పలు రకాల సాంస్కృతిక కార్యక్రమాలు పలువురును ఆకట్టుకునే విధంగా నిలిచాయి. ఈ సందర్భంగా మల్లెం కొండేశ్వర స్వామి దేవాలయం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ మిరియం కొండయ్య యాదవ్ మాట్లాడుతూ అంకాలమ్మ సమేత మల్లెం కొండెస్వర స్వామి దేవాలయం తిరుణాల సందర్భంగా ముందస్తుగా స్వామి వారి గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని నాలుగు మండలాలలోనూ 54 గ్రామాల్లో స్వామివారిని ఊరేగింపు నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా బ్రాహ్మణపల్లె, రామాపురం, నిరుద్రాయపల్లె, ఎల్లారెడ్డిపేట, రాఘాయాపేట, అగ్రహారం, చెన్నారం, బెడుసు పల్లె, వీరారెడ్డి నగర్, కొత్తశెట్టి వారి పల్లె, గోపవరం, శ్రీనివాసపురం, బద్వేల్ మున్సిపాలిటీ పరిధి అలాగే మర్రిపాడు, అనంతసాగర్ మండలాలలో స్వామివారిని గిరిప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం ఫిబ్రవరి 15వ తారీఖున అంగరంగ వైభవంగా స్వామివారి తిరుణాల కార్యక్రమం, స్వామి వారి కల్యాణోత్సవం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి పూర్తిస్థాయిలో ఏపీఐఐసీ డైరెక్టర్ వద్దిబోయిన ప్రసాద్‌రెడ్డి, సహాయ, సహకారాలు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ తాసిల్దార్ ఉదయభాస్కర్ రాజు, మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి, టిడిపి మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి వెంగల్ రెడ్డి, సింగంపల్లె శివయ్య స్వామి, రామ్మూర్తి నాయుడు, పెరుగు వెంకటయ్య, మిత్తి కాయల రమణ, మున్సిపల్ వైస్ చైర్మన్ సాయి కృష్ణ, వైసిపి మున్సిపల్ అధ్యక్షులు గుర్రంపాటి సుందరరామిరెడ్డి, స్టేట్ ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య, చిందుకూరి హనుమంతు, ప్రసాద్, గోపవరం ఎంపీపీ ధనలక్ష్మమ్మ, మామిడి సుధాకర్, వల్లెల శివశంకర్‌రెడ్డి, యల్లారెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, పలువురు భక్తులు కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.





# బ్యాంకు ఉద్యోగులకు ఇచ్చిన హామీని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

## వారానికి ఐదు పని దినాలు ఆచరణలోకి తేవాలి
## పెండింగ్‌లో ఉన్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి
## ఒంగోలులో బ్యాంకు ఉద్యోగుల భారీ బైక్ ర్యాలీ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)**

12వ ద్వైపాక్షిక సమావేశంలో బ్యాంకు ఉద్యోగుల యూనియన్లకు ఇచ్చిన ఒప్పందాన్ని వెంటనే అమలులోకి తీసుకురావాలని బ్యాంకు ఉద్యోగ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ ఇచ్చిన దేశ వ్యాపిత సమ్మెలో భాగంగా బ్యాంకు ఉద్యోగులు ఒంగోలు నగరంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మినీ స్టేడియం నుండి ఒంగోలు అద్దంకి బస్టాండ్ సెంటర్ వరకు నిర్వహించిన ర్యాలీలో వేలాది మంది ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభలో సంఘ నాయకులు రాజేష్ ఖన్నా మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 10 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులు, అధికారులు సమ్మెలో పాల్గొన్నారని పేర్కొన్నారు. 2023లో కేంద్ర ప్రభుత్వం బ్యాంకు ఉద్యోగులకు వారానికి ఐదు రోజులు పని దినాల హామీ ఇచ్చిందన్నారు. అయితే దానిని అమలు చేయడం మరిచిందన్నారు. ఈపాటికి కేంద్ర ప్రభుత్వ శాఖలుగా ఉన్న ఎల్ఐసి, రిజర్వ్ బ్యాంక్ వంటి సంస్థలలో ఐదు రోజుల పని దినాలు అమలవుతున్నాయన్నారు. రిటైర్మెంట్ అయినా ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగుల స్థానంలో కొత్త నియామకాలు లేని కారణంగా ఉన్న సిబ్బందిపై పని భారం పెరిగిందన్నారు. అదేకమంది మానసికంగా ఇబ్బందులు పడుతూ ఆస్పత్రుల పాలు అవుతుంటే, మరికొందరు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఉదయం 9 గంటల నుండి రాత్రుల వరకు పనిచేయాల్సిన పరిస్థితిలు నెలకొన్నాయి అన్నారు. కేంద్రం వెంటనే ప్రభుత్వ బ్యాంకులకు ఐదు రోజుల పని దినాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో రానున్న కాలంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు రాజీవ్, సుధాకర్ రావు, ఉమా శంకర్, బ్రహ్మానాయుడు, కిషోర్ రెడ్డి, రవి ప్రకాష్, ఏడుకొండలు, ఏఐటీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు నాయకులు చీకటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.









## మోడరన్ పల్లెగా ఎస్సీ కాలనీ
## ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)**

నాగులుప్పలపాడు గ్రామంలోని ఎస్సి కాలనిలోని సీసీ రోడ్డులను, సైడ్ డ్రైనేజీలను సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి. ఎన్. విజయ్ కుమార్ పరిశీలించారు. నాగులుప్పలపాడు గ్రామం ఎస్సి కాలనీ ముందు గల మెయిన్ రోడ్డు , కాలనీల యందు సిమెంట్ రోడ్డులు, కాలువల నిర్మాణానికి ఎంజీఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.1.50 కోట్లతో కేటాయించిన పనులను మంగళవారం పరిశీలించి అధికారులకు పలు సూచనలను, సలహాలను ఇచ్చి త్వరగా పనులను పూర్తి చేయవలసిందిగా ఆదేశించారు. రోడ్లకు అడ్డంగా ఎలక్ట్రికల్ 60 కరెంట్ స్తంభాలను, కాలనీలలో వున్నా లోవోల్టెజ్ విద్యుత్ తీగలను తక్షణమే పరిష్కారం చేయాలని, 2 కొత్త విద్యుత్ ట్రాన్స్ఫర్మర్‌లను ఏర్పాటు చేయమని విద్యుత్ శాఖ వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డిఈఈ కృష్ణమోహన్, ఎలక్ట్రికల్ డిఈఈ హరిబాబు, ఎంపీడీఓ రవి, ప్రవీణ్, విద్యుత్‌శాఖ ఎఈఈ, జెఈఈ, ఏపీవో, మండల అధికారులు, పోతినేని శ్రీనివాసరావు, మండల, గ్రామ నాయకులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర ఒక చరిత్ర
## ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు






**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)**

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ గతంలో చేపట్టిన యువగళం పాదయాత్ర దేశ రాజకీయాల్లోని ఒక చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిపోతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు అన్నారు. రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేష్ యువ గళం పాదయాత్ర మూడేళ్లు పూర్తయిన సందర్భంగా చీఫ్ విప్ జీవి ఆధ్వర్యంలో మంగళవారం వినుకొండ కార్యాలయం వద్ద టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును చీఫ్ విప్ జీవి కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోకేష్ బాబు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా యువ గళం పాదయాత్రను విజయవంతంగా పూర్తి చేశారని అన్నారు. అడుగడుగునా అడ్డంకులు సృష్టించిన అక్రమ కేసులతో సీఎం చంద్రబాబు నాయుడుని వైసీపీ పాలకులు ఇబ్బంది పెట్టిన పవన్ కళ్యాణ్ వంటి నేతలను వేధించినా లోకేష్ ఎక్కడ వెనకడుగు వేయకుండా 3,132 కిలోమీటర్లు మేర నిలిచి ప్రజల పక్షాన నిలిచారని ఆయన గుర్తు చేశారు. నేడు విద్యార్థులకు అత్యాధునిక విద్య అందించేందుకు మంత్రిగా లోకేష్ అన్ని విధాల కృషి చేస్తున్నారని వివరించారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు ఆకర్షిస్తూ నిరుద్యోగ యువతతో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారని వివరించారు. కార్యక్రమంలో జిడిసిసిబి చైర్మన్ మక్కన మల్లికార్జునరావు, నాయకులు పాల్గొన్నారు.

## మూడేళ్ళు ముగించుకున్న యువగళం పాదయాత్ర




**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, జనవరి 27)**

నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాదయాత్రకు మూడు సంవత్సరాలు పూర్తి కావడం అనేది కేవలం ఒక తేదీ కాదు. అది నాటి జగన్ నియంత పాలనకు మోగిన హెచ్చరిక. ప్రజల్ని మోసం చేసిన అహంకారానికి, రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిన అవినీతికి వ్యతిరేకంగా రగిలిన ప్రజా ఉద్యమమే యువగళం. గ్రామం నుంచి గడప వరకు, రైతు నుంచి యువత వరకు ప్రజల ఆవేదనను తన భుజాలపై మోసుకుని, జగన్ సామ్రాజ్యాన్ని కూలదోసిన ప్రజా కూటమికి బలమైన పునాదులు వేసిన పోరాట యోధుడు నారా లోకేష్ బాబు మాటలతో కాదు, నడకతో రాజకీయాన్ని మార్చిన నాయకుడు, భయానికి కాదు, భరోసాకు ప్రతీకగా నిలిచిన యువ నాయకుడు లోకేష్ బాబు. యువగళం పాదయాత్రతో ప్రజల్లో చైతన్యం రగిలి, చివరకు అహంకార ప్రభుత్వానికి చరమగీతం పాడింది. అదే ప్రజా తీర్పుతో రాష్ట్రానికి నూతన భవిష్యత్తు దిశ చూపుతున్న లోకేష్ బాబు నాయకత్వం ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌కు అవసరమైన శక్తి. ప్రజల పక్షాన నిలబడి, నియంతత్వాన్ని మట్టుబెట్టిన యువగళం స్ఫూర్తి మరింత ఉప్పొంగాలి. ప్రజా పాలన బలోపేతం కావాలి. నారా లోకేష్ బాబు, పవన్ కళ్యాణ్ సహకారంతో చంద్రబాబు నాయకత్వంలో నరేంద్ర మోదీ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ విజయం సాధించాలి.

## దోమల నిర్మూలన పై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే దామచర్ల

### పోతురాజు కాలువపై డ్రోన్ సాయంతో స్ప్రే
### డ్రోన్ సామర్థ్యం, పనితీరు గురించి ఎమ్మెల్యే దామచర్లకు కమిషనర్ వివరణ

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)**

ఒంగోలు నగరంలో దోమల నిర్మూలనపై స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు ప్రత్యేక దృష్టి సారించారు. దోమల వ్యాప్తికి ప్రధాన కేంద్రంగా ఉన్న పోతురాజుకాలువ నుండి వాటిని నిర్మూలించాలని నిర్ణయించారు. ఈ మేరకు నగర పాలక సంస్థ కమిషనర్ వెంకటేశ్వరరావుతో మాట్లాడి హైదరాబాద్ నుండి పెద్ద డ్రోన్ తెప్పించారు. డ్రోన్ సాయంతో పోతురాజు కాలువ మొత్తం దోమల మందు స్ప్రే చేసేలా ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఒంగోలుకు వచ్చిన వ్యోమిక్ డ్రోన్ ను దామచర్ల జనార్దన్ రావు పరిశీలించారు. ఆ డ్రోన్ సామర్థ్యం, పనితీరు గురించి ఎమ్మెల్యే దామచర్లకు కమిషనర్ వివరించారు. గుంటూరు రోడ్డులోని పోతురాజు కాలువ వద్ద డ్రోన్ సాయంతో దోమల మందు స్ప్రే చేయడాన్ని దామచర్ల పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ నగరంలో దోమల నిర్మూలనకు నగర పాలక సంస్థ చేపడుతున్న కార్యక్రమాలకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయరాదని, ముఖ్యంగా కాలువల్లో చెత్త వేయకుండా నగర పాలక సంస్థ ఇచ్చిన డస్ట్ బిన్‌లో వేసి పారిశుధ్య కార్యక్రమం మెరుగుదలకు సహకరించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా మలేరియా అధికారి మధుసూదనరావు, టీడీపి నాయకులు బందారు మదన్, గోగినేని రామారావు, చిరంజీవి, కొక్కిలి గడ్డ లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.








## కానిస్టేబుల్ కోటికి ఉత్తమ సేవా పురస్కారం

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 27)**

నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో తొలి సారి జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పొదిలి పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న కోటి ఉత్తమ సేవలు అందించినందుకు గాను అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సోమవారం జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కోటి జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు, మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. బాధ్యతగా పని చేసే ఉద్యోగికి ఈ అవార్డు మరింత స్ఫూర్తినిస్తుందని తోటి స్టేషన్ సిబ్బంది, మిత్రులు, శ్రేయోభిలాషులు తెలియజేశారు.

# దళిత యువతి నళిని బలన్మరణం పై ఒంగోలు ఆర్డీవో విచారణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

దళిత యువత మైరాల నళిని బలవన్మరణం ఘటనపై ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న ఒంగోలు కబాడీపాలెంలోని మృతురాలి స్వగృహంలో విచారణ జరిపారు. గత డిసెంబర్ నెల 7వ తేదీన ఒంగోలు కబాడీపాలెనికి చెందిన మైరాల నళిని సూసైడ్ లెటర్ రాసి తమ ఇంటిలోనే ఉరి వేసుకొని మరణించింది. ఈ ఘటన ఒంగోలు టూ టౌన్ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నెంబర్ 166/25 బీఎన్ఎస్ఎస్ 194 సెక్షన్ అనుమానాస్పద మరణంగా పోలీసులు కేసు రిజిస్టర్ చేశారు. మరుసటి రోజు ఒంగోలు గవర్నమెంట్ హాస్పిటల్ నందు శవపంచనామా సమయంలో ఒంగోలు టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మేడా శ్రీనివాసరావు తొ దళిత నాయకులు నీలం నాగేంద్రరావు,చప్పిడి వెంగళరావు, దారా అంజయ్యలు వాగ్వాదానికి దిగారు. నళిని ఒంగోలు మహేందర్ నగర్ కు చెందిన సింగోతు శ్రీనివాస్ అనే యువకుడిని ప్రేమించానని, పెళ్లి చేసుకుంటానని నమ్మించి మోసం చేశాడని వారి తల్లిదండ్రులు కూడా తాను ఇంటికి వెళితే అవమానించారని అందువలనే తాను ఆత్మహత్య చేసుకున్నట్లు సూసైడ్ లో పేర్కొన్న విధంగా ఎందుకు కేసు కట్టలేదని సీఐ శ్రీనివాసరావును ప్రశ్నించారు. సూసైడ్ లెటర్లో పేర్కొన్నట్టు బీఎన్ఎస్ఎస్ 108, ఎస్సీ ఎస్టీ యాక్టు ప్రకారం కేసు కట్టకుండా



బీఎన్ఎస్ఎస్ 194 అనుమానాదస్పదం మరణంగా కేసు కట్టటం పోలీస్ వైఖరి అనుమానాస్పదంగా ఉందన్నారు. ఉదయం 10 నుండి రాత్రి 7 గంటల వరకు పోలీసులకు దళిత నాయకుల మధ్య వివాదం నెలకొంది. లీగల్ ఒపీనియన్ తీసుకొని కేసు మారుస్తామని టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అనగా, ఈ కేసులో లీగల్ ఒపీనియన్ అవసరం లేదు సూసైడ్ లెటర్ ప్రకారం బీఎన్ఎస్ఎస్ 108 , ఎస్సీ ఎస్టీ యాక్ట్ వెయ్యాలని నీలం నాగేంద్రం టూ టౌన్ సిఐ తో అన్నారు. పై అధికారుల అనుమతి తీసుకుంటామని టూటౌన్ సిఐ సాయంత్రం వరకు కాలయాపన చేశారు.అంతట దళిత నాయకులు గవర్నమెంట్ హాస్పిటల్ ముందు పోలీస్ వైఖరిపై ఆందోళన చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి ఫిర్యాదు చేయుటకై దళిత నాయకులు కలెక్టరేట్ చేరుకున్నారు. అంతట హడావుడిగా ఒంగోలు టూ టౌన్ ఎస్ఐ దళిత నాయకులు డిమాండ్ చేసినట్టు ఎస్సీ ఎస్టీ యాక్ట్ మరియు దీ చీ వా వా 108 సెక్షన్ గా మార్చి ఆల్టర్ మెమో పంపించారు. ఈ ఘటనపై దళిత నాయకులు జిల్లా కలెక్టర్ రాజబాబుకి ఫిర్యాదు చేయగా, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్నను విచారణ అధికారిగా నియమించారు.కలెక్టర్ ఆదేశాలతో 27వ తేదీ మంగళవారం ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు తాసిల్దార్ పిన్నక మధుసూదన్ రావు తన సిబ్బందితో నళిని తల్లితండ్రులను,బంధువులను,దళిత నేత నీలం నాగేంద్ర సమక్షంలో విచారించారు. నళిని కేసులో ముద్దాయి సింగోతు శ్రీనివాసరావును ఒంగోలు డి.ఎస్.పి రాయపాటి శ్రీనివాసరావు ఈరోజు అరెస్టు చేసి జైలుకు పంపించారని నీలం నాగేంద్ర ఒంగోలు ఆర్టీవో కి తెలిపారు. నళిని కేసులో నిందితుడు తెలుగుదేశం పార్టీకి చెందిన వాడైనందున ఈ కేసు విచారణ నత్త నడకగా సాగిందని, ముద్దాయి కులం కొత్తపట్నం మండలంలో తెలుగుదేశానికి అనుకూలమైనది కావడంతో, పోలీస్ అరెస్టు, రెవెన్యూ విచారణ కూడా ఇంతవరకు జరగలేదు అన్నారు. వెంటనే నళిని కుటుంబానికి ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ కొరకు రిపోర్టు కలెక్టరేట్ కి పంపించాలని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్నను దళిత నాయకుడు నీలం నాగేంద్రం కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి, స్థానిక నాయకులు కట్టా సుధాకర్, యాదల రాజశేఖర్, తదితరులు ఉన్నారు

# విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, జనవరి 27)

మండలంలోని చిన్న పట్టపుపాలెం ఎంపీపీ స్కూల్ నందు మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంఈఓ-2 పివి. రమణయ్య చేతుల మీదుగా విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది. నల్లపురెడ్డి ఈశ్వరరెడ్డి రూ.7000 విలువ గల టీ షర్ట్స్ బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ చాకిచెర్ల. హెడ్మాస్టర్ జనార్ధనరావు, పిడి ఓ శ్రీనివాసులు, ఎన్. ఈశ్వరరెడ్డి, సిఆర్ఎంటి ప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అంబటి ప్రసాదరావు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పొలం పిలుస్తుంది





(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 27)

మండలంలోని కంబాలపాడు, నందిపాలెం గ్రామాలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మిరప పంటను పరిశీలించారు. మిరప పంటలో పై ముడత గమనించడం జరిగింది. ఈ తల్లి పిల్ల పురుగులు ఆకు అడుగు భాగంలో గుంపులుగా చేరి రసాన్ని పిల్చడం వలన ఆకులపై బొబ్బర్లు ఏర్పడి ఆఖరికి పైకి ముడుచుకుపోతాయి తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు మొక్క గడుసు భారిన ఆకులగా మారుతాయి. వాతావరణం పొడిగా బెట్టగా ఉన్నప్పుడు, ఉష్ణోగ్రత ఎక్కువగా ఉన్నప్పుడు ఈ పురుగులు తమ సంతతిని చాలా త్వరగా వృద్ధి చేసుకుంటాయి. దీన్ని నివారణకు నీలి రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 అమర్చాలన్నారు. తీవ్రత ఎక్కువగా ఉన్న యెడల అసెఫట్ ఏ300 శీతీ థయోమెతోక్సమ్ఏ100 గ్రాములు ఒక ఎకరానికి పిచికారి చేయాలని తెలిపారు. పూతను ఆశించిన తామర పురుగులు నివారణకు బవేరియా అనే జీవశిలీంద్ర నాసులను 5 గ్రాములు ఒక లీటర్ నీటి కలిపి పిచికారి చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామా రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం





(షణ్ముఖ వెలుగు, పొందూరు, జనవరి 27)

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వార్షికోత్సవ సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాతం శ్రీనివాసరావుతో పాటు గ్రామ యంపిటిసి పమిడి నాగేశ్వరరావు, యాజమాన్య కమిటీ ఛైర్మన్ కొల్లూరి సుధాకర్ మాజీ ఛైర్మన్ కప్పగంతు జయరామయ్య, గ్రామ పెద్దలు ఏరువ ఆనంద్, పాపినేని రామారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వివిధ అంశములలో నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.

# విద్యార్థులు నైతిక విలువలతో ముందుకు నడవాలి

**నీతి, నిజాయితీ, ధర్మాన్ని పాటించే వాళ్లు రియల్ హీరోలు**

**రైజ్ ఇండియా విజన్ 2047లో విద్యార్థుల పాత్ర కీలకం**

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు**

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)

ప్రతి విద్యార్థి నైతిక విలువలు అలవర్చుకొని దేశభక్తితో ముందుకు నడవాలని ప్రభుత్వ చీఫ్ విప్ సీనియర్ శాసనసభ్యులు జివి ఆంజనేయులు కోరారు. శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మంగళవారం జరిగిన రైజ్ ఇండియా విజన్ 2047 కార్యక్రమానికి చీఫ్ విప్ జీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ దేశం కోసం పోరాడిన అల్లూరి సీతారామరాజు, ప్రకాశం పంతులు లాంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు దేశభక్తితో విద్యలో రాణిస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించి వికసిక్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని సూచించారు. పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు నీతి, నిజాయితీ, దయ, ధర్మం, బాధ్యత, గౌరవం వంటి విలువలను అలవర్చుకొని ముందుకు సాగే వారే జీవితంలో రియల్ హీరోలని వివరించారు. విద్యార్థులను మంచి పౌరులుగా, సమాజానికి సేవ చేసే సంపూర్ణ వ్యక్తిత్వాన్ని అలవర్చుకునే విధంగా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కీలక పాత్ర పోషించాలని కోరారు. విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి నూతన టెక్నాలజీలతో నైపుణ్యాలను సంపాదించి ప్రపంచంలో భారతదేశం అగ్రగామిగా నిలిచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కోరారు. వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్ 2047 ప్రతి విద్యార్థి అర్థం చేసుకొని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. నైతిక విలువలతో విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి ప్రతి ఒక్కరూ భావి భారత పౌరులుగా ఎదగాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.





# ఘనంగా పిఎమ్ శ్రీ ఏపీ మోడల్ స్కూల్ వార్షికోత్సవం

(షణ్ముఖ వెలుగు, కనిగిరి రూరల్, జనవరి 27)

కనిగిరి పట్టణంలోని ఏపీ మోడల్ స్కూల్లో నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా, విజయవంతంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తులసి పద్మావతి మొదటగా పాఠశాల వార్షిక నివేదిక ను సమర్పించారు. తరువాత విద్యార్థులను ఉద్దేశించి ప్రోత్సాహకరమైన ప్రసంగం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన చదువుతో పాటు, క్రీడా,సాంస్కృతిక రంగాలలో కూడా రాణించాలని సూచించారు. తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ పందిటి మోహన్ మాట్లాడుతూ పిల్లలను ప్రతి రోజూ పాఠశాల క్రమం తప్పకుండా, ఆలస్యం లేకుండా పాఠశాల కు పంపాలని అప్పుడే వారు చదువుతో పాటుగా అన్ని రంగాలలో ముందు ఉంటారని వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న తల్లి దండ్రుల కమిటీ పందిటి చైర్మన్ మోహన్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, నాటికలు, గీతాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా విద్యా, క్రీడా, సాంస్కృతిక రంగాలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. విద్యార్థుల ప్రతిభకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకల్లో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల అభివృద్ధికి అందరూ కలిసి కృషి చేయాలని నిర్ణయించారు.









# అన్నా క్యాంటీన్ పరిసరాలు శుభ్రంగా ఉండాలి

**జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)

పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం మధ్యాహ్నం ఒంగోలు కొత్తపట్నం బస్టాండ్ వద్ద వున్న అన్నా క్యాంటీన్ ను జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసి, భోజన ఏర్పాట్లను పరిశీలించారు. పేద వారు భోజనం చేసే అన్నా క్యాంటిన్ ప్రదేశం, పరిసరాలు శుభ్రంగా వుండేలా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి భోజనం చేస్తున్న ప్రజలతో మాట్లాడుతూ మీరు ఏమి పని చేస్తున్నారు. భోజనం ఎలా వున్నది తదితర వివరాలను ఆరా తీసారు. ఆవరణలో పారిశుధ్యం, ప్లేట్లు వేడినీళ్ళతో శుభ్రం చేయడం, ఆహార నాణ్యత ఉండేలా చూడాలని, ఎటువంటి ఫిర్యాదులకు అవకాశం లేకుండా పనిచేయాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం క్యాంటీన్లో స్వయంగా భోజనం చేసి, భోజనం ఏర్పాట్లు పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు.

# వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం కావాలి

## డిఈఓ రేణుక దేవి







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 27)
మండలంలోని జి హెచ్ యస్ యర్రగొండపాలెం పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఉత్సాహవంతంగా నిర్వహించారు. జిల్లా విద్యా శాఖాధికారి రేణుక ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ వున్న కొద్ది సమయం ఉపాధ్యాయులు చెప్పే సూచనలు పాటించాలని ఒక క్రమబద్ధమైన టైం టేబుల్ ఏర్పాటు చేసుకుని చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. ఇప్పటికే 100 రోజుల కార్యక్రమం జిల్లాలో చక్కగా నిర్వహించారనీ ఇక మిగిలిన కొన్నిరోజులు చక్కటి ప్రణాళికతో చదవాలనీ 100 % ఉత్తీర్ణతే లక్ష్యంగా చదవాలనీ , ఉపాధ్యాయులు చక్కని తర్ఫీదునివ్వాలన్నారు. పరీక్షలంటే భయం లేకుండా మీరు చదివిన విషయాలన్నీ బాగా గుర్తుకు తెచ్చుకోవాలనీ, తోటి విద్యార్థులతో వివాదాలకు వెళ్లకుండా , స్నేహపూర్వక వాతావరణం ఉండేలా చూసుకోవాలన్నారు. విద్యార్థుల యొక్క కృషి అంతా ఫలితాలలో వ్యక్తమవుతుందని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచి మంచిఫలితాలతో జిల్లా కు, మండలానికీ మీ పాఠశాలకు, తల్లిదండ్రులకు, మండలానికి మంచిపేరు తీసుకుని రావాలనీ పిలుపునిచ్చారు. మరో ముఖ్య అతిథి జిల్లా ఉప విద్యాధికారి యం శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థులు ఎంత బాగా చదివినా పరీక్షలలో చూపే ప్రదర్శన ద్వారానే ఫలితాలు వస్తాయనీ, వార్షికోత్సవ కార్యక్రమంలో చక్కని ప్రతిభ చూపించారనీ కార్యక్రమంలో చిన్నారులు వినూత్న ప్రదర్శనలు ఆకట్టుకున్నాయనీ , ఇక్కడ చూపిన ఉత్సాహం పరీక్షలలో కూడా చూపించి మంచి ఫలితాలు తీసుకుని రావాలన్నారు. ఇప్పుడున్న కొద్ది సమయం ఉపాధ్యాయుల సూచనలూ పాటిస్తే ఉత్తమ ఫలితాలు సాధించ వచ్చన్నారు. ఎంఈఓ ఆంజనేయులు మాట్లాడుతూ సంవత్సరమంతా ఎంత చదివామన్నది కాదు ఎంత మంచి ఫలితాలు వచ్చియన్నది ముఖ్యమనీ , చదవటం అందరూ చదువుతారు కానీ పరీక్షలు కొందరే బాగా రాయగలుగుతారు .అదే ఫలితాలు వస్తాయన్నారు. మీకు మీరుగా ఒక ప్రణాళిక ఏర్పాటు చేసుకోవాలని ,టీవీ లు , సెల్ ఫోన్లు , సినిమా లతో సమయాన్ని వృధా చేసుకోరాదని మంచి ఫలితాలతో బంగారు భవితకు బాటలు వేసుకోవాలన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాశిం మాట్లాడుతూ మా పాఠశాలకు వచ్చి మా చిన్నారులను ఆశీర్వదించిన డిఇఓ రేణుకా దేవి డివైఇఓ యం శ్రీనివాసులుకి యంఇఓలు ఆంజనేయులు, మల్లా నాయక్, భాస్కర్, ఇందిరా ప్రసాద్ ప్రధానోపాధ్యాయులు హేమ్లా నాయక్, సీహెచ్ వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాశిం మాట్లాడుతూ సంవత్సరమంతా ఎన్నో అల్లర్లు, తమాషాగా సాగినప్పటికీ పరీక్షలు రాయాల్సిందేనని, ఆ ఫలితాలే మీ భవిష్యత్తుకు బాటలు వేస్తాయని, మంచి ఫలితాల కోసం ఈ వున్న కొద్దికాలం ఉపయోగించుకోవాలని, ఉపాధ్యాయుల సూచనలు పాటించాలని తెలిపారు. వివిధ మండల విద్యాధికారులు, పాఠశాల సిబ్బంది హాజరై విద్యార్థులు మంచి ఫలితాలతో మంచి భవిష్యత్తు కు బాటలు ఏర్పాటు చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, వేషధారణలు, నాటికలు చాలా సందేశాత్మకంగా, ఉత్సహవంతంగా ప్రదర్శించి చూపరులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులలో ప్రత్యేకతలు గుర్తించి వారికి తగు తర్ఫీదు నిచ్చి సాంస్కృతిక కార్యక్రమ కృషి అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమాలలో ఎస్ఎంసి చైర్మన్ రసూల్ ఖాన్, వైస్ చైర్మన్ పాఠశాలల సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థుల పై చూపిన శ్రద్ధ, ప్రేమానురాగాలు, సహకారం మరిచిపోలేనిదని ప్రధానోపాధ్యాయులు సిబ్బంది పై ప్రశంసల జల్లు కురిపించారు.



# విద్యార్థులు మంచి మార్కులు సాధించాలి

విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి
బాలికలు స్వీయరక్షణ కలిగిఉండాలి
సైబర్ నేరాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి
యర్రగొండపాలెం సీఐ కే అజయ్ కుమార్




(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, జనవరి 27)
విద్యార్థులు ఇష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని యర్రగొండపాలెం సీఐ కే అజయ్ కుమార్ అన్నారు. మంగళవారం యర్రగొండపాలెంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి అధ్యక్షతన జరిగిన పదవ తరగతి విద్యార్థుల ఫేర్ వెల్, పాఠశాల వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ కే అజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు మంచి మార్కు లు సాధించి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. అలాగే బాలికలు తప్పనిసరిగా స్వీయ రక్షణ కలిగి ఉండాలని, ఎదుటి వారి నుంచి తమను తాము రక్షించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. స్వీయ రక్షణ నైపుణ్యాలు, మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలన్నారు. ఆదే విధం గా సైబర్ భద్రత నియమాలు గురించి వివరిస్తూ మొబైల్ ఫోన్స్ ఎక్కువగా వాడటం వల్ల సైబర్ క్రైమ్ లాంటి నేరాలు జరగడానికి అవకాశం ఉందని తెలిపారు. అనాధరైస్డ్ యాప్స్, మొబైల్స్లో వచ్చే లింకులు ఓపెన్ చేయవద్దని సూచించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎస్ తిరుమల దేవి ఉత్తమ ఎంఈఓగా అవార్డు అందుకున్న ఎంఈఓ పెద్దింటి ఆంజనేయులు ఘనంగా సన్మానించారు. ఎంఈఓ సేవలను కొనియాడారు. అలాగే ఉత్తమ కానిస్టేబుల్గా ఎంపికైన డి మౌలాలి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీఐ కే అజయ్ కుమార్, ఎంఈఓ ఆంజనేయులు, ఎంఈఓ2 మల్లు నాయక్, ఎస్ఐ పి చౌడయ్య, కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం, నీటి సరఫరా సిబ్బంది ప్రతిరోజూ పర్యవేక్షణ చేయాలి



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 27)
కనిగిరి పట్టణంలో పారిశుధ్యం, నీటి సరఫరా సిబ్బంది ప్రతిరోజూ క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా సేవలు నిరంతరంగా అందించాలని మునిసిపల్ కమీషనర్ పర్వతనేని శ్రీధర్ అన్నారు. మంగళవారం పురపాలకసంఘము పరిధిలోని చింతలపాలెం, శంఖవరం, ఎస్సి కాలని తదితర ప్రాంతాల్లో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కమీషనర్ పి.శ్రీధర్ మాట్లాడుతూ వార్డులో వీధి లైట్లు, కాలువల శు భ్రం చేయించాలని ఆయా సంబంధించిన సిబ్బందికి ఆదేశించారు. రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు, పిచ్చి మొక్కలు పెరిగి ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు ఫిర్యాదు చేశారు. వార్డులలో నెలకొన్న సమస్యలను ప్రజల నుండి తెలుసుకుని గ్యాంగ్ వర్క్ ద్వారా ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమం చేపట్టాలని శానిటరి ఇన్స్పెక్టర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఫిబ్రవరి మొదటి వారంలో జరగబోవు జల సంరక్షా మాసం కార్యక్రమంలో నీటి సరఫరా చేసే ట్యాంకులను శుభ్రం చేయాలని ఇంజనీరింగ్ సిబ్బందిని తెలిపారు. ముత్తుములవారి వీధి నందు మురుగు వాడకంలో లేని చేతిపంపును తొలగించాలన్నారు. పారిశుధ్యం, విధ్యుత్, నీటి సరఫరాలో సమస్యలు సంబందిత సచివాలయాలలో ఫిర్యాదు చేయాలన్నారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను నమోదు చేసుకుని నిర్ణీత గడువు లోపు పరిష్కరించాలని సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. అనంతరం తీగలగొందిలో గల అన్న క్యాంటీన్?ను తనిఖీ చేసిన ఆహార నాణ్యత, పరిశుభ్రత, సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు శుభ్రమైన, నాణ్యమైన భోజనం అందేలా నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని నిర్వహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ కోటేశ్వరరావు, శానిటరి ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, మునిసిపల్, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## తహశీల్దార్ ప్రభాకకరావుకి ఘన సన్మానం



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 27)
అద్భుతమైన ప్రజా సేవ, పారదర్శకమైన పాలన , భూ సమస్యల పరిష్కారంలో చొరవ చూపి సోమవారం బాపట్ల కలెక్టరేట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వినోద్ కుమార్ చేతులమీదుగా ఉత్తమ తహశీల్దార్గా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా మండల టీచర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం తహశీల్దార్ జె.ప్రభాకరరావును పూలమాలలు అందించి శాలువ కప్పి ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీచర్స్ అసోసియేషన్ నాయకులు,ఉపాద్యాయలు పాల్గొన్నారు.

## గుడ్ టచ్ - బ్యాడ్ టచ్ పై అవగాహన కార్యక్రమం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, జనవరి 27)
గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పిల్లల భద్రతే లక్ష్యంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ ప్రభుత్వ ఉర్దూ ప్రాథమిక పాఠశాల నందు 'గుడ్ టచ్ - బ్యాడ్ టచ్'పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు శరీర భద్రత, వ్యక్తిగత హద్దులు, అనుచిత స్పర్శను గుర్తించడం, అటువంటి సందర్భాల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా నమ్మకమైన వ్యక్తులకు తెలియజేయాల్సిన అవసరాన్ని సులభమైన భాషలో వివరించారు. గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ చిన్న వయసులోనే ఈ అవగాహన కల్పించడం ద్వారా పిల్లలను లైంగిక వేధింపుల నుంచి రక్షించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో పిల్లల సందేహాలను నివృత్తి చేసి ఆసంధర్భాలలో ధైర్యంగా "నో" చెప్పేలా ప్రోత్సహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన గుడ్ హెల్ప్ ప్రతినిధులను ఉపాధ్యాయులు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి అవగాహన కార్యక్రమాలను మరిన్ని పాఠశాలల్లో నిర్వహించనున్నట్లు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దీవెన,గుడ్ హెల్ప్ డైరెక్టర్ నాగవేణి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, జనవరి 27)
జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, ప్రజా రవాణా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్టిసి ప్రజా రవాణా శాఖ ఉద్యోగుల పిల్లల్లో సృజనాత్మకతను ప్రోత్సహించడంతో పాటు సామాజిక అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో కనిగిరి డిపో నందు చిత్రలేఖన పోటీలు నిర్వహించినట్లు డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం తెలిపారు. ఈ పోటీల్లో వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఆర్టీసీ ఉద్యోగుల పిల్లలు ఉత్సాహంగా పాల్గొని రంగురంగుల చిత్రాలతో తమ ప్రతిభను చాటుకున్నారు. రోడ్డు భద్రత, పర్యావరణ పరిరక్షణ, శుభ్రత వంటి అంశాల పై వారు గీసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. పోటీల్లో పాల్గొన్న పిల్లలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీలలో ప్రథమ స్థానంలో నిలిచిన సయ్యద్ రిషాన్ కు శుక్రవారం జిల్లా స్థాయిలో జరిగే కార్యక్రమలో మార్కాపురం జిల్లా కలెక్టర్ చేతుల మీదగా బహుమతి, ప్రశంసా పత్రం అదజేస్తారని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది,ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు టెస్ట్ పేపర్లు పంపిణీ

పంపిణీ చేస్తున్న జిల్లా కార్యదర్శి డాక్టర్ పిచ్చయ్య



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, జనవరి 27)

పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను గిద్దలూరు పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత అయిన డాక్టర్ మొర్రి పిచ్చయ్య తన సొంత నిధులను ఖర్చు చేసి పాఠశాల ప్రధానోపాధ్యాయిని బొగ్గు భారతికి మంగళవారం అందజేశారు. ఈ మోడల్ టెస్ట్ పేపర్స్‌ను ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించబడి విద్యార్థులకు ఉపయుక్త కరంగా ఉంటుందని జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్య అన్నారు. తమ సంఘం సామాజిక స్పృహ కలిగి అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తుందన్నారు. ఈ మెటీరియల్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయినీరాలు భారతి తన పాఠశాలలో చదువుతున్న 30 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. విద్యార్థులకు మెటీరియల్స్‌ను ఉచితంగా అందించిన జిల్లా కార్యదర్శి డాక్టర్ మొర్రి పిచ్చయ్యకు పాఠశాల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘురాం, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

## ఘనంగా జడ్పీ పాఠశాల వార్షికోత్సవం



(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, జనవరి 27)

స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ప్రధానోపాధ్యాయుడు వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలిపారు. ఉపాధ్యాయులతో పాటు విద్యార్థి తల్లిదండ్రులు తోడ్పాటు ఉంటే అద్భుతాలను సృష్టిస్తారని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు ఆటపాటలు కూడా చాలా అవసరమని అన్నారు. ఇలాంటివి విద్యార్థుల్లో దాగివున్న కళా నైపుణ్యాన్ని బయటికి వచ్చారా చేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్ జి రాజేంద్ర బాబు. ఎంఈఓ రవిచంద్రబాబు, మాజీ సర్పంచ్ పల్లపోతు ప్రసాద్, మండల మురళీమోహన్, కొమ్మి వెంకట్రావు, అహ్మద్ హుస్సేన్, విశ్రాంత ఉపాధ్యాయుడు వెంకట్రావు, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి, కొండపి విశ్వేశ్వరరావు, మండల రామయ్య, విటల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్‌టియు ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 27)

రాష్ట్రోపాధ్యాయ సంఘం రూపొందించిన ఎస్ఎస్సి స్టడీ మెటీరియల్‌ను తిప్పాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మార్కాపురం మండల శాఖ ప్రధాన కార్యదర్శి టి వెంకటరమణ సౌజన్యంతో గ్రామ కాపురస్తుడు రెడ్డెం చినగాలిరెడ్డి కుమారుడు వీర రాఘవరెడ్డి ఆర్థిక సహకారంతో 45 మంది విద్యార్థులకు రూ.3వేలు విలువ కలిగిన స్టడీ మెటీరియల్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎర్రయ్య ప్రధానోపాధ్యాయులు ఎస్ కె దిల్షాద్ బేగం, మండల శాఖ అధ్యక్షులు అక్కల నారాయణ, ఉపాధ్యాయులు డి బ్రహ్మయ్య, ఎస్‌కె అమీర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్టీ నాయకులు మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిప్పాయపాలెం విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని కోరారు.

# విద్యార్థులు ఇప్పటి నుంచే ఉన్నత లక్ష్యం నిర్దేశించుకోవాలి

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి















(షణ్ముఖ వెలుగు, పొదిలి, జనవరి 27)

విద్యార్థులు ఇప్పటి నుంచే ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని ఆ దిశగా చదువులు కొనసాగించాలని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. పొదిలి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగిన 52 వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వీలైనంతవరకు సెల్ ఫోన్ దూరంగా ఉండాలని ఒకవేళ అవసరమైతే అది విద్యకు ఉపయోగపడే విధంగా ఉండేలా చూసుకోవాలన్నారు. చిన్నప్పుడు నుంచి విద్యార్థులు ఉన్నత లక్ష్యం నిర్దేశించుకుని దానికి తగ్గట్టు కష్టపడి దాన్ని సాధించాలని అన్నారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో త్వరలో ఉద్యోగాలు కూడా వస్తాయని, అందువల్ల కష్టపడి ప్రతి విద్యార్థి మంచి చదువులు చదవుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో వివిధ పోటీల్లో ప్రథమ ద్వితీయ, స్థానాలు సాధించిన వారికి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.

# శ్రీ కాటంరాజు తిరునాళ్లకు సహకారం అందించాలి

## మార్కాపురం సబ్ కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, జనవరి 27)

రానున్న మార్చి నెల 18వ తేదీన జరగనున్న శ్రీ కాటంరాజు తిరునాళ్ల సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవ్ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్‌లు మార్కాపురం సబ్ కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా సుమారు ఒకటిన్నర లక్షలకు పైగా వస్తున్నటువంటి భక్తుల సౌకర్యార్థం కమిటీ వారికి తోడ్పాటుగా నిలిచి వివిధ ప్రభుత్వ శాఖల వారి యొక్క సహకారాన్ని అందించాల్సిందిగా సబ్ కలెక్టర్ శివరామిరెడ్డిని అభ్యర్థించారు. గతంలో పనిచేసిన అనేకమంది ఆర్డీవోలు సబ్ కలెక్టర్లు ఎంతో తోడ్పాటు అందించారని తిరునాళ్ల ఏర్పాట్ల విషయంలో పూర్తిగా సహకరించాలని రానున్న తిరుణాలలో కూడా తమరి ఆధ్వర్యంలో ఆర్టీసీ గ్రామీణ నీటి పారుదల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యుత్ శాఖ పోలీసు శాఖ, రెవెన్యూ శాఖల యొక్క అధికారుల పర్యవేక్షణలో పూర్తిస్థాయిలో ఏర్పాట్లను పర్యవేక్షించాలని కోరారు. సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి మార్కాపురం డివిజన్ ప్రాంతంలోని అనేక సంవత్సరాలుగా వివిధ హోదాల్లో పని చేస్తూ కాటమరాజు తిరునాళ్ల గురించి విని ఉన్నామని త్వరలో అన్ని శాఖలను సమన్వయపరిచి గతంలో అధికారులు ఏ విధంగా అయితే వివిధ రకాల ఏర్పాట్లను చేయటంతో పాటు పోలీసు శాఖ వారిచే బందోబస్తు కూడా నిర్వహిస్తామని తెలిపారు. నల్లమల అడవి ప్రాంతంలో ఉన్నటువంటి కాటమరాజు గంగాభవానిల దేవస్థానానికి భవిష్యత్తులో వెలుగొండ ప్రాజెక్టు కారణంగా ప్రస్తుతం ఉన్నటువంటి జమ్మనపల్లి సుంకేసుల కాలనూతల గుణం చర్ల మీదుగా వెళ్లే దారి అందుబాటులో ఉండకపోవచ్చని మరొక దారిని ఏర్పాటు చేసుకోవడం కోసం ప్రయత్నాలు చేయాలని కూడా సూచించారు. ఆలయానికి వస్తున్నటువంటి భక్తుల సంఖ్య దినదినాభివృద్ధి చెందుతున్న కారణంగా భక్తులకు అనేక సౌకర్యాలు కల్పించడమే కమిటీ యొక్క బాధ్యతగా ఉండాలని సూచించారు. సబ్ కలెక్టర్ సూచనల ప్రకారం పోలీసు శాఖ మరియు ఇతర అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు జరిపిన అనంతరం లక్షలాదిగా వస్తున్నటువంటి భక్తులకు వివిధ సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ తెలియజేశారు. చరిత్రలో ఎంతో ప్రసిద్ధిగాంచినటువంటి శ్రీ వేణుతల కాటమరాజు గంగాభవాని దేవస్థానం యొక్క ప్రభావాన్ని పెంచే క్రమంలో భాగంగా భక్తుల యొక్క భూరి విరాళాలతో దేవాదాయ ధర్మాదాయ శాఖ యొక్క సహకారంతో నభూతో న భవిష్యత్ అన్నట్టుగా ఆలయాన్ని నిర్మించాలని అనుకుంటున్నట్టు సబ్ కలెక్టర్‌కి విన్నవించారు. ఇప్పటివరకు అనేకమంది అధికారులు ఇచ్చినటువంటి పూర్తి సహాయ సహకారాలతోనూ సలహాలతోను కమిటీ వారి యొక్క ఐకమత్యంతోను తిరుణాలను ప్రతి సంవత్సరం వివిధ గ్రామాల భక్తుల యొక్క సంపూర్ణ సహకారాలతో పూజారుల యొక్క ఐక్యతతో ఘనంగా నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ ముఖ్య బాధ్యులు పి ఎల్ పి యాదవ్ వారికి తెలియజేశారు. అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని త్వరలో ఆలయ సందర్శన చేద్దామని ప్రజలందరికీ ఆమోదయోగ్యమైన విధంగా నూతన రహదారిని ఏర్పాటు చేసుకోవడానికి కమిటీ వారు అధికారుల యొక్క సహకారాన్ని ఆశిస్తున్నామని వారికి తెలియజేయడమైనది. సబ్ కలెక్టర్ శివరామిరెడ్డిని కలిసిన వారిలో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శులు బుర్రి చిన్న వెంకటేశ్వర్లు యాదవ్, ఒంటేరు నాగేశ్వరరావు యాదవ్, ఉపాధ్యక్షులు అల్లంరాజు శ్రీనివాస్ యాదవ్, బోరిగొర్ల గాలయ్య యాదవ్ , తదితరులు ఉన్నారు.

## ఐదు రోజుల పనిదినాలు కల్పించాలంటూ ఉధృతంగా బ్యాంకు ఉద్యోగుల సమ్మె



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 27)

మంగళవారం బ్యాంకు యూనియన్స్ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మార్కాపురంలో అన్ని బ్యాంక్ ఉద్యోగులు యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంకింగ్ యూనియన్స్ తరపున భారతీయ స్టేట్ బ్యాంక్ మార్కాపురం ముఖ్య కార్యాలయం దగ్గర కేంద్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీ ప్రకారం తమకు 5 రోజుల పని దినాలు కల్పించాలని కోరుతూ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియూ జిల్లా నాయకులు డీఎంకే రఫీ, నాగరాజు, ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ రవీంద్ర, షేక్ ఖాసీం, ఎస్ ఎఫ్ఐ నాయకులు కె విజయ్, మొదలగు అన్ని కార్మిక సంఘాల నాయకులు పాల్గొని తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. బ్యాంకు యూనియన్ నాయకులు కొత్తేర్వ కాశిరెడ్డి మాట్లాడుతూ అన్ని కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలు, ఆర్థిక సంస్థలు, ఇన్స్యూరెన్స్ సంస్థలు వారానికి 5 రోజులు మాత్రమే పనిచేస్తుంటే కేవలం బ్యాంకులు మాత్రమే 6 రోజులు తమ కార్యకలాపాలు సాగిస్తూ ఉద్యగులు తీవమైన పని భారంతో తక్కువమంది సిబ్బందితో వేదనతో తమ సేవలను అందిస్తున్నారు. ప్రభుత్వం గతం లో ఇచ్చిన హామీ ప్రకారం తమకు ఖచ్చితంగా 5 రోజుల పనిదినాలు కల్పించాలంటూ కోరుతూ ఈ న్యాయమైన తమ డిమాండును తక్షణమే చేయాలని కోరుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ నాయకులు బుక్కే రాజానాయక్, ముత్యాల రమణారెడ్డి, సయ్యద్ అబ్దుల్లా, కృష్ణ, ఆదినారాయణ, టంగుటూరి హరిబాబు, నల్లబోతుల శ్రీను, చుండి అశోక్, ఎస్‌సి, ఎస్‌టి నాయకులు గండి దయాకర్, మహిళా ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు మార్కాపురం స్టేట్ బ్యాంక్ నుండి గడియార స్తంభం వరకు ర్యాలీగా తరలివెళ్లి తమ డిమాండ్లను నెరవేర్చాలని నినదించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# క్షేత్రస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను ఎంపిడిఓలు కీలకంగా వ్యవహరించాలి

## జిల్లా కలెక్టర్ పి రాజాబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, జనవరి 27)
క్షేత్రస్థాయిలో చేపట్టే అభివృద్ధి పనులను పరిశీలించడంలో ఎంపీడీవోలే తనకు కళ్ళు, చెవులుగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా నిరంతరం పర్యవేక్షించాలని ఆయన దిశానిర్దేశం చేశారు. పలు అభివృద్ధి కార్యక్రమాలపై మంగళవారం ప్రకాశం భవనం నుంచి జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణతో కలిసి మండల స్థాయి అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మండల స్థాయి అధికారులు వారంలో కనీసం మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రాధాన్యమిచ్చి చేపట్టిన పనుల్లో స్పష్టమైన పురోగతి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్ర స్థాయిలో చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు ఎంపీడీవోలే నోడల్ ఆఫీసర్లు అని ఆయన చెప్పారు. ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా నిధులను పూర్తిస్థాయిలో వినియోగించడంపై దృష్టి పెట్టాలన్నారు. వేసవిలో తాగునీటికి సమస్యలు తలెత్తకుండా చేపడుతున్న పనులను వేగవంతం చేయాలన్నారు. ఉగాది రోజున గృహప్రవేశాలు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించినందున లక్ష్యం మేరకు ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో వినూత్నంగా అమలు చేస్తున్న ' వన్ ఆఫీసర్ – వన్ ఇన్‌స్టిట్యూట్ ' కార్యక్రమంలో అధికారులు అందరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ చెప్పారు. సామాజిక బాధ్యతతోనూ పనిచేయాలన్నారు. హాస్టళ్ళు, పాఠశాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి, వీటి పట్ల ప్రజల్లో సానుకూల అభిప్రాయం పెంచడానికి చొరవ తీసుకోవాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. నిరక్షరాస్యులను గుర్తించి వారికి చదువు నేర్పించేలా ' అక్షర ఆంధ్ర ' కార్యక్రమంలో నమోదు పెంచేలా చూడాలన్నారు. పదవ తరగతి పరీక్షలు రాసే విద్యార్థుల కోసం అమలు చేస్తున్న వందరోజుల ప్రణాళిక అమలులో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. విద్యార్థుల పట్ల టీచర్లు అనుచితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని ఆయన హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాటికి అన్ని బాలికల పాఠశాలలు, హాస్టళ్ళలో టాయిలెట్ల నిర్మాణం, మరమ్మతు పనులు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో పారిశుధ్యంలో నిర్లక్ష్యం ఉండరాదు అన్నారు. అటవీ భూములు, మడ అడవులు అన్యాక్రాంతం కాకుండా చూడాలన్నారు. ' మీకోసం ' అర్జీల పరిష్కారంలో నాణ్యత కీలకమని, అర్జీదారుల్లో సంతృప్తి స్థాయి పెరిగేలా వీటిని పరిష్కరించాలని ఆయన పునరుద్ఘాటించారు. ఎంఎస్ఎంఈ పార్కుల కోసం అవసరమైన స్థలాలను త్వరగా గుర్తించాలని చెప్పారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఓ బి చిన ఓబులేసు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




# తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం పనులను వేగవంతం చేయాలి

## ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఆదేశం





(షణ్ముఖ వెలుగు, వినుకొండ, జనవరి 27)
వినుకొండ మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వాటర్ స్క్రీన్ పనులను వెంటనే ప్రారంభించాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పబ్లిక్ హెల్త్ అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని నీటి సరఫరా మెరుగుదలపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ పథకం కింద 29 కోట్ల రూపాయలతో ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. ప్రాజెక్టు విస్తరణలో భాగంగా 186 కోట్ల రూపాయల నిధులకు సంబంధించి మరో పది రోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు అధికారులు స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా శంకుస్థాపన, టెండర్ల ప్రక్రియను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జీవీ అధికారులకు సూచించారు. అన్ని అనుమతులు త్వరితగతిన పూర్తి చేసి, ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేయాలని ఆయన ఆదేశించారు. వినుకొండ ప్రజల దశాబ్దాల తాగునీటి కష్టాలను తీర్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో డీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి వైద్య సామగ్రి వితరణ



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, జనవరి 27)
మండలంలోని చిన్నగంజాం ప్రభుత్వ వైద్యశాలకు చిన్నగంజాం గ్రామానికి చెందిన వలివేటి విశ్వనాథ్‌బాబు మంగళవారం హాస్పటల్ నందు ఉపయోగించే వైద్య సామగ్రి అయిన కట్టు గుడ్డలను సీతా మహాలక్ష్మి చేతుల మేదగా డాక్టర్ పి సాయి శ్రీ చరణ్, ఎంఎన్ఓ సుబ్బారావుకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సాయి శ్రీ చరణ్ మాట్లాడుతూ హస్పిటల్ కి వచ్చే పేషెంట్లు కు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలనే ఉన్నత ఉద్దేశ్యంతో వలివేటి విశ్వనాథ్ బాబు, సీతా మహాలక్ష్మి చేసిన వితరణ అభినందనీయమన్నారు. వీరు గతంలో పలుమార్లు మందులు, ఇతర వైద్య సామాగ్రిని అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి శ్రీ చరణ్, దాత సీతా మహాలక్ష్మి, సుబ్బరావు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# బాలోత్సవాలను జయప్రదం చేయండి

## ప్రకాశం బాలోత్సవాల వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన జెవివి జిల్లా గౌరవాధ్యక్షులు డాక్టర్ బి జవహర్, లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది పార్థసారధి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, జనవరి 27)
ఫిబ్రవరి 7, 8వ తేదీలలో ఒంగోలులోని పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో జరిగే తృతీయ బాలోత్సవాలను జయప్రదం చేయాలని జన విజ్ఞాన వేదిక జిల్లా గౌరవాధ్యక్షుడు డాక్టర్ బి జవహర్ పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జవహర్ నర్సింగ్ హోమ్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బాల ఉత్సవాల వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. బాలోత్సవాలను గత రెండేళ్లుగా నిర్వహిస్తున్నామని, విద్యార్థులలో చిన్నతనం నుంచి వారిలో దాగివున్న దేశభక్తి భావాలు, సామాజిక స్పృహ, మానవ విలువలు, శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం, సృజనాత్మకతను వెలికి తీయడం కోసం ప్రతి ఏడాది విద్యార్థులకు బాలోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు చలువాది పార్థసారధి మాట్లాడుతూ బాలోత్సవాలను విజయవంతం చేయాలని, అందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా బాల ఉత్సవాల వాల్ పోస్టర్లను డాక్టర్ బి జవహర్, డాక్టర్ వేణుగోపాల్, చలవాది పార్థసారథి, జెవివి రాష్ట్ర నాయకులు కే సుబ్రమణ్యా చారి ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెవివి రాష్ట్ర నాయకులు కే. సుబ్రహ్మణ్య చారి,జెవివి జిల్లా నాయకులు నల్లూరి వెంకటేశ్వరరావు, చలవాది రమేష్, ఎస్ కే సిలార్, బి ఆంజనేయులు, వీరారెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు రోజా రావు, చలువాది శ్రీను, కోశాధికారి పర్వతం వెంకటేశ్వర్లు, సహాధ్యక్షులు మన్నం శ్రీను,మండల నాయకులు జనార్దన్ రావు, గుద్దంటి వెంకటేశ్వర్లు, నాగార్జున, పిరమేష్, ఏడుకొండలు, ముప్పురి వెంకటేశ్వర్లు, ప్రసాదు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్న ప్రకాశం పోలీసులు

## హెల్మెట్ ధరించడం తలకు భారం కాదు ప్రాణానికి రక్షణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, జనవరి 27)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ పరిధిలోని పోలీస్ అధికారులు, సిబ్బంది కలసి రోడ్డు భద్రతా నియమాలను వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ముఖ్యమైన కూడలి, బ్లాక్ స్పాట్స్, ఆక్సిడెంట్ ప్రొనె ఏరియా వద్ద ప్రజలకు, వాహనచోదకులకు అవగాహన ఫ్లెక్సీలు ఏర్పాటు చేయటం, జాతీయ రహదారి పై రోడ్డు భద్రత, రక్షణ, అతివేగం వంటి విషయాలపై సంకేత బోర్డులతో అవగాహన కల్పించారు. రహదారులపై ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అవగాహన కల్పిస్తూన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయడంతో ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయని, తప్పనిసరిగా ప్రామాణిక కలిగిన హెల్మెట్ ధరించి వాహనం నడపాలని అధికారులు సూచించారు. తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, ఎక్కువ స్పీడ్ తో వెళ్లరాదని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీస్ అధికారులు కోరారు.

# నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు

## వాహనదారులు నిబంధనలు పాటించాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, జనవరి 27)
అతిక్రమించి మితిమీరిన వేగంతో వాహనాలు నడిపితే చర్యలు తప్పవని మార్కాపురం మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావు హెచ్చరించారు. మంగళవారం మండలంలోని సీత నాగులవరం సమీపంలో వ్యవసాయ కూలీలు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. వాహన చోదకులు రోడ్డుభద్రతా నియమాలు పాటించా లని, మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్లు కూలీలకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఆటోలో ఎక్కువమందిని ఎక్కించుకొని ప్రయాణం చేయు రాదని తెలిపారు. ప్రయాణిం చేవారు తప్పని సరిగా సీటు బెల్టు, ధరించాలని సూచించారు.

